## కోవిడ్‌లో సేవలకు సింగరేణికి గుర్తింపు



భూపాలపల్లి ఏరియాను ప్రశంసించిన గవర్నర్... 16లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 17, డిసెంబర్, 2022 16 పేజీలు


## 22 ఏళ్లు గడచినా
# పట్టించుకోరా



వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగుల తిప్పలు

రెగ్యూలరైజేషన్ ఉత్తర్వులు జారీ చేయాలన్న ఉద్యోగులు

2 లో..

భూపాలపల్లి, ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య శాఖలో 22 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యూలరైజ్ కాకపోవటం వలన ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. పారామెడికల్ విభాగంలో 1214 మంది సుధీర్ఘంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని పోరాట, ఆందోళన ర్యక్రమాలు చేపట్టడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మస్యను తీసుకుపోవటం జరిగింది. అయినప్పటికి వారి సమస్యను పట్టించుకున్న వారు కరువయ్యారు.

## కోట్ల నిధులు
# దుభార పనులు

- జాతర నిధులు మింగుతున్న జంపన్నవాగుపనులు
- ప్రతిసారి జాతరకు జంపన్నవాగులో ఇసుక పనులు
- కాంట్రాక్టర్‌లకు కాసులు కురిపిస్తున్న అధ్వానపు పనులు
- నీటిపారుదల శాఖ అధికారులే కారణమని ఆరోపణలు
- ఇప్పటికైనా ఇసుక చదును, కట్టలు వేయడం నిలుపివేయాలి
- శాశ్వత పనులు చేసే దిశగా అధికారులు దృష్టి పెట్టాలి

తాడ్వాయి, ప్రభాతవార్త : కోట్లాది రూపాయల పనులను దుభార పనులకు వెచ్చిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. జంపన్నవాగులో ఇసుక చదును చేయించే పనులు చేయిస్తున్నారు. దాతల సమయంలో ఈ పనులు చేయించుటకు గత మహాజాతర సందర్భంగా రెండు విధాలుగా పనులు మిషన్‌లతో చేయించారు. చిలకలగుట్ట వద్ద ఉన్నటువంటి ఇసుకను మిషన్‌లతో తోడి లారీల్లో తెచ్చి జంపన్నవాగులో డంప్ చేశారు. కొత్తూరు కాజ్వే నుండి వంతెన దాక ఇటు ఊరట్టం క్యాజ్‌వే నుండి బ్రిడ్జ్ దాక ఇసుక పోసి లెవలింగ్ చేశారు.

2 లో..



బిజెపి ప్రజావ్యతిరేక
## విధానాలకై పోరాడాలి

2 వివరాలు లో..




## బమ్మెర టూరిజం ప్రాజెక్టుపై కలెక్టర్ సమీక్ష



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లా కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ట్రాఫిక్ నియంత్రణ బాగుంటేనే నగరాభివృద్ధి సాధ్యం



2 లో..

వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త : వరంగల్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ బాగుంటే నగరం అభివృద్ధి సాధించడంతో పాటు పెట్టుబడులు పెట్టెందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారని వరంగల్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

# 22 ఏళ్లు గడచినా పట్టించుకోరా

(మొదటి పేజీ తరువాయి..)

కాంట్రాక్ట్ ఉద్యోగులు క్రమబద్దీకరణకు అర్హత కలిగి ఉన్నప్పటికి అమలు చేయటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తున్నది. ఇప్పటికి పారామెడికల్ విభాగంలో 22 ఏళ్ల నుండి ఒప్పంద పద్దతిలో డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ సాంక్షన్ అండ్ పోస్టుల్లో రోస్టర్ ప్రక్రియను అనుసరించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా నియమింపబడిన ఉద్యోగులకు కొంత మందికి వయో పరిమితి దాటిపోయే అవకాశమున్నది. రిటైర్మెంట్ నాటికి కనీసం క్రమబద్దీకరణ అవుతుందనే భావిస్తున్న వారికి అందని ద్రాక్షగా మారింది. ఈ క్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇప్పటికే ఉద్యోగుల క్రమబద్దీకరణ ఫైలు ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుమతి పొంది వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి వద్ద ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పలు కార్యక్రమాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులను భాగస్వామ్యం చేస్తుండగా వారి సమస్యను మాత్రం పట్టించుకోవటం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 18 నుండి కంటి వెలుగు పథకంను ప్రారంభించనుండగా అందులో సైతం కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర కొనసాగనున్నది. అనునిత్యం వైద్య సేవలకు అంకితమై జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో కరోనా కాలంలో ప్రాణాలకు సైతం తెగించి వైద్య సేవలను అందించిన విషయం తెలిసిందే. ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోగా వారి కుటుంబ సభ్యులు అనాథలుగా మిగిలారు. వైద్య ఆరోగ్య శాఖ దేశ వ్యాప్తంగా అవార్డులను సొంతం చేసుకుంటున్నదంటే ప్రధాన కారణం పారామెడికల్ ఉద్యోగుల పనితనమే అని గుర్తించక తప్పదు. ప్రభుత్వం వద్ద సాంక్షన్ పోస్టుల్లో పని చేస్తున్న జీవో నెంబర్ 16 అర్హత కలిగిన ఉద్యోగులు లాబ్ టెక్నీషియన్, హెల్త్ అసిస్టెంట్, ఫార్మసిస్టులు, నేత్ర వైద్య సహాయకులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు నెలనెల వేతనాలు సైతం రాకుండా రెండు, మూడు అంతకు ఎక్కువ రోజులకు వేతనాలు వస్తుండటం వలన ఆయా కుటుంబాలు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నాయి. రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరణ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని వారు కోరుకుంటున్నారు.

**రెగ్యూలరైజ్ చేయాలి....శ్రీరాముల శ్రీనివాస్, కాంట్రాక్ట్ పారామెడికల్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి**

ఎన్నో ఏళ్ల నుండి వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ కార్మికులుగా శాశ్వత ఉద్యోగులకు సమానంగా విధులు నిర్వహిస్తున్నాం. కాని మమ్మల్ని పర్మినెంట్ చేయకపోవటం వలన అన్ని రకాలుగా నష్టపోతున్నాం. విధులు మాత్రం ప్రభుత్వ నిభందనల ప్రకారం చేస్తున్నప్పటికి 22 ఏళ్ల గడుస్తున్నా నేటి వరకు క్రమబద్దీకరణ చేయకపోవటం వలన ఇబ్బందులు పడుతున్నాం.

**ప్రభుత్వం స్పందించాలి.......రావుల శ్యాంప్రసాద్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

పలుమార్లు పారామెడికల్ విభాగంలో పనిచేస్తున్న వారిని క్రమబద్దీకరణ చేయాలని రెండు దశాబ్దాల నుండి ప్రభుత్వాలను కోరుచున్నాం. ప్రభుత్వాలు మారుతున్నాయి, కాని మా తలరాతలు మాత్రం మారటం లేదు. కొంత మంది రిటైర్డ్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పుడన్నా ప్రభుత్వం స్పందించి మా సమస్యకు పరిష్కారం చూపాలి.

# ట్రాఫిక్ నియంత్రణ బాగుంటేనే నగరాభివృద్ధి సాధ్యం



(మొదటి పేజీ తరువాయి..)

ట్రాఫిక్ అధికారులతో కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణతో పాటు ట్రాఫిక్ అధికారులను నిర్వర్తించాల్సింధిన విధులు పలు సూచనలు చేసారు. అనవసర చాలన్ల విధించడం తగ్గిస్తూనే ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే జరిమానాలు విధించాలని. కేవలం ద్విచక్ర వాహనదారులపై దృష్టి సారించకుండా కార్లు తో పాటు ఇతర వాహనాలపై ట్రాఫిక్ అధికారులు దృష్టి పెట్టాలని త్వరలో స్టాప్ లైన్లు జీబ్రా లైన్లను ఏర్పాటు చేయబడుతుందని రాబోవు జనవరి 1 తారీకు నుండి స్టాప్ లాన్లు దాటి ముందుకు వస్తే జరిమానాలు విధించాలని అలాగే ప్రతి కూడళ్ళలోను ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని ఫ్రీ లెఫ్ట్ నిబంధనను అతాక్రమిస్తే జరిమానా తప్పదని ముఖ్యంగా అధికారులు సమస్యలను అధ్యయానం చేసి పరిష్కార మార్గాన్ని వెతకాలని అన్నారు. అలాగే జంక్షన్లల్లో ఆటోలు నిలిపి వేయకుండా లగు చర్యలు తీసుకోవడంతో పాటు ఆటో డ్రైవర్ల అడ్డాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని వాహనాలు పార్కింగ్ చేసే విధంగా తగు ప్రచారం చేయాలని బ్యాంకులు వైన్ షాపు బార్ల ముందుగా వాహనాల క్రమబద్దీకరణ చేసేందుకుగా సంబంధిత యాజమాన్యం ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని ఏర్పాటు చేసుకోకే విధంగా అకారులు సూచించాలన్నారు. రాబోవు రోజుల్లో ట్రాఫిక్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి ఇన్స్పెక్టర్ అధికారి అధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యలు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేస్తారని హైదరాబాద్ తరహాలోనే అపరేషన్ రోప్ నిర్వహించ బడుతుంది. ఈ ఆపరేషన్లో భాగంగా నగరంలో ప్రధాన రహదారుల్లో వాహనాల రాకపోకలు సజావుగా కొనసాగటానికి ప్రమాదకరమైన రీతిలో అనుమతించని ప్రదేశాల్లో నిలిపిన వాహనాలను తరలించడానికి మోటార్ వాహనాలు చిరు వ్యాపారులు వ్యాపార సంస్థలు రహదారుల ఆక్రమణను నిరోధించడమే ఆపరేషన్ రోప్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఇంచార్జి అదనపు డిసిపిలు పుష్పా రెడ్డి ట్రాఫిక్ ఏసిపి మధుసూధన్ వరంగల్ హన్మకొండ కాజీపేట ఇన్స్పెక్టర్లు బాబులాల్ రవికుమార్ రామకృష్ణ ఆర్. ఐ శేకర్ బాబు ఇతర ఇన్స్పెక్టర్ కరుణాకర్ విజయ్ కుమార్ ఎస్.ఐ.ఆర్ ఎస్.ఐలు పాల్గొన్నారు.

# ఎందుకింత నిర్లక్ష్యం..

**- ప్రజల సొమ్ము దొంగల పాలు**

**- స్వచ్ఛతకు తెచ్చారు..**

**మూలకు చేర్చారు**

**-సమాచారం ఉన్న**

**పట్టించుకోని అధికారులు**

*మణుగూరు రూరల్,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. ప్రజల సొమ్ములను పన్నుల రూపంలో వసూలు చేస్తూ దొంగలపాలు చేస్తున్నారు. వివరాలోకి వెళ్తే..గత వారం పది రోజులుగా మణుగూరు మున్సిపాలిటిలో రెండు చెత్త సేకరించే ఆటోలు మాయం,మరో టాటా ఏసి చెత్త ట్రాలీ ఆటోలోని ఇంజన్,విడిభాగాలు మాయం అయ్యాయని ప్రభాతవార్త పత్రికలో సాక్షాలతో కథనాలు వచ్చిన సంబంధిత




మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీకి చె ందిన ఓ అధికారిని వివరణ కోరగా .. గతంలో పని చేసిన మున్సిపల్ కమీషనర్ వాటిని స్క్రాప్కు వేశారని తమకు అంత వరకే సమాచారం ఉందన్నారు. మణుగూరు సురక్షా బస్టాండ్ వద్ద గల ఆటో మెకానిక్ను వివరణ అడుగగా... టాటా ఏసి ట్రాలీ చెత్త వాహనం గత 9 నెలల నుండి తమ మెకానిక్ షెడ్లోనే ఉందని మున్సిపాలిటీకి చెందిన కొంతమంది సిబ్బంది,మణుగూరుకు చెందిన ఓ ఆటోమొబైల్ వ్యాపారి ఆటోలోని ఇంజన్,విడిభాగాలను మాయం చేశారన్నారు. అదేవిధంగా శేషగిరినగర్ మజీద్ ప్రాంతంలో ఉన్న రెండు చెత్త సేకరించే ఆటోలను సైతం ఇనుపకొట్టుకు తరలించారని తెలుస్తోంది. మున్సిపాలిటికి చెందిన టాటా ఏసి చెత్త ట్రాలీ ఇంజన్,విడిభాగాలు మాయం అయినప్పటికి,టాటా ఏసి మిగతా ట్రాలీ బాడీ మండల పరిధిలోని ఉడతాన్ గుంపు మెకానిక్ ఇంట్లో ఉందని సమాచారం ఇచ్చిన ఇంత వరకు మున్సిపాలిటీ అధికారులు అటువైపు కూడ తిరిగి చూడలేదంటే వారికి పని మీద ఎంత చిత్తశుద్ది ఉందో ప్రజలే గమనించాలి. ప్రజల వద్ద ఇష్టానుసారంగా పన్నుల మీద పన్నులు వసూలు చేస్తూ ప్రజల డబ్బులతో లక్షలు వెచ్చించి స్వచ్ఛత,పరిశుభ్రత మెరుగు కోసం కొనుగోలు చేసిన నూతన వాహనాలను చిన్నచిన్న రిపేర్లకే మున్సిపాలిటీలో ఓమూలన పడవేశారు. దీంతో కొత్త వాహనాలు కళ్లముందే దుమ్ము, ధూళి,బురద పేరుకుపోయి పాడవుతున్నాయి. అందులోని బ్యాటరీలు,వాహనాల టైర్లు సైతం సిబ్బందే మాయం చేస్తున్నట్లు సమాచారం. ఇకనైనా ఉన్నతాధికారు దృష్టిసారించాలని మండల ప్రజలు,ప్రజా సంఘాలు,సామాజిక కార్తకర్తలు కోరుతున్నారు.

# బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకై పోరాడాలి

**సిపిఎం నాయకులు జి.నాగయ్య, తమ్మినేని వీరభద్రం**



**మామునూర్ ప్రభాతార్త డిసెంబర్ 16:** నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) విస్తృ స్థాయి సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలగంటి రత్నమాల అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జి.నాగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్యలు పెరుగుతున్నాయని రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలు ఇంటి కిరాయి కట్టలేక ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని అర్హులైన వారికి పక్కా ఇండ్లు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని సామాన్య ప్రజలు బతకడం కష్టంగా మారిందని అన్నారు. కార్మిక రైతు వ్యతిరేక విధానాలను కేంద్రం వెనకకు తీసుకోవాలని, దేశంలో అన్ని పార్టీలు సామాన్య ప్రజను మోసం చేస్తూనే ఉన్నాయని ప్రస్తుతం యే పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. దేశం మొత్తం కమ్యూనిష్టు పార్టీలవైపు చూస్తున్నారని ఇప్పటికైనా ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జగదీష్, జిల్లా కార్యదర్శి రంగన్న, జిల్లా నాయకులు బుక్క సమ్మన్న, కుమారస్వామి, సింగారపు బాబు, సిఐటియుసి జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా కమిటి సభ్యులు మాలోతు సాగర్, ఆరూరి కుమార్, ,సాయన్న, శ్రీధర్, స్వామి, వెంకన్న, గుజ్జుల ఉమ, బొల్ల సాంబయ్య, అక్కినేని పెల్లి యాదగిరి, బషీర్ సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల నిధులు.. దుభార పనులు ..!!

(మొదటి పేజీ తరువాయి..)

ఈ పనులతో ఎలాంటి ప్రయోజనాలు లేవనే విమర్శలు వస్తున్నారు. అధికారులు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి పంపించడం ఆ పనులకు నిదులు మంజూరు చేయడం పరిపాటిగా మారింది. ఈ పనులను అధికార పక్షం ప్రజాప్రతినిధులే చేపట్టడం జరిగింది. రెండవ విధమైన పనులు చేయించారు. ఇసుకను లెవెలింగ్ చేయడం నెలరోజులు పట్టింది. ఇదిలా ఉండగా ఊరట్టం క్రాజ్వే అవతల పెద్ద ఎత్తున వాగులో ఇసుకను కట్టలు కట్టడం చేయించారు. ఇదేమిటి .. ఈ విధంగా ఎందుకు చేయిస్తున్నారని పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీస్తే సమాధానం చెప్పకుండా ముఖం చాటేశారు. ఐదున్నర కోట్లతో లెవెలింగ్ చేసేందు కోసం మరొక విధమైన పనులు రెండున్నర కోట్ల వెచ్చించి కట్టలు కట్టించేందుకు పనులు చేయించారు. మళ్ళీ జంపన్నవాగులో ఇసుకంత వరదకు కొట్టుకుపోయింది. నిధులన్ని దుబార చేశారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా మినీ మేడారం జాతర పై దృష్టి పెట్టి శాశ్వత పనులు చేయించే విధంగా సందేహాలు రాకుండా చూడాలని కోరుతున్నారు.

# సీఎంకేసీఆర్ను కలిసి ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావును ఢిల్లీలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మర్యాద పూర్వకంగా కలిసినట్లు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, మన్యం పత్రిక సీఈవో కంది రామచంద్రారెడ్డి, మణుగూరు మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టంరాంబాబు, చందా హరికృష్ణ, ఎన్ఎన్ రాజు. వేణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటికోసం వెళ్లి కరెంటుషాక్‌కుగురై మహిళ మృతి

**జఫర్‌గడ్, డిసెంబరు 16 ప్రభాతవార్త :**
తాగునీటికోసం వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన ఓ మహిళ కరెంటు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జఫర్‌గడ్ మండలం ముగ్దుం తండా శివారు అవుసుల తండా లో జరిగింది. తండా



వాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మం డలంలోని ముగ్దుం తండా శివారు అవుసుల తండా గ్రామానికిచెందిన జువారి లక్ష్మీ (32) వ్యవసాయ పనులు చేసు కుంటూ ఉండేదని, తాగునీటిని తెచ్చుకునేందుకు ఊరు పక్కనే ఉన్నటువంటి వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా వాటర్ బాటిల్ లో నీళ్లు నింపుతుండగా ఒక్కసారి గా కరెంట్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందిందని గ్రామస్థులు తెలిపారు. మృతురాలుకు కూతురు, కుమారుడు ఉన్నారని, భర్త ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవ్ తెలిపారు.

# చెరువులో పడి బాలుడు మృతి



**నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
ప్రమాధవశాత్తు బాలుడు చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని మేడపల్లి గ్రామ సమీపంలోని చెరువులో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం మేడపల్లి గ్రామానికి చెందిన మర్ద రాజు సుమలత దంపతుల ఏకైక కుమారుడు మర్ద అభినయ్‌గౌడ్(13) స్థానిక పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువు తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం పాఠశాలకు వెళ్లకుండా తమ ఇంటి పాడిగేదెలను మేత కోసం తీసుకెళ్లి మేపు తున్న క్రమంలో కొన్ని పాడి గేదెలు సమీప చెరువులోకి వెళ్లగా వాటిని ఇంటికి మళ్లించేం దుకు చెరువులోకి దిగి ప్రయత్నించారు. ఈ



నేపథ్యంలో ప్రమాధవ శాత్తు చెరువులో పడి మునిగపోయి మృతిచెంది నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ బాలుడు మృతి చెందడంతో గ్రామస్తులు కన్నీటి పర్యా ంతమయ్యారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి మృతి

**నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
నర్సంపేట ఏరియా ఆసుపత్రిలో ఓ రోగి మృతిచెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చెన్నారావుపేట మండలం తిమ్మరాయినిపహాడ్ గ్రామానికి చెందిన నరిశెట్టి మెర్సి బాబు అనే వ్యక్తి గ్రామంలో ఒంటరిగా జీవనం గడుపుతుండే వాడు. వారం రోజుల నుంచి జ్వరంతో బాదపడుతుండగా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అంబులెన్స్‌లో నర్సంపేట సివిల్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆసుపత్రిలో వైద్యులు ఆరోగిని పరీక్షించారో లేదో తెలియదు కాని అంతలోనే రోగి మృతిచెందారు. దీంతో ఆసుపత్రికి వచ్చిన రోగిని వైద్యులు తక్షణమే



పరీక్షించి చికిత్సలు అందించి రక్షించాల్సిన అవసరం ఉండేదని ఆరోపిస్తున్నారు.

# తండ్రిని కడతేర్చిన తనయుడు

**వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 16:**
డబ్బుకోసం కన్న తండ్రినే కడతేర్చిన ఘటన మండలంలోని బండ తండా గ్రామంలో చోటు చేసుకోవడంతో మండలంలో సంచలనం సృష్టించింది. ఈ ఘటనకు సంబందించిన వివరాలు స్థానిక ఆస్సై నవిన్ కుమార్ వెల్లడిస్తూ మండలంలోని బండ తండ ఆమ్లెట్ గ్రామానికి చెందిన భూక్య లెక్కు(63) ను అతని తనయుడు భూక్య సారయ్య (33) తండ్రితో గొడవ పడి ముఖంపై పిడి గుద్దులతో దాడి చేమడంతో అక్కడికక్కడే తన తడ్రి సృహ కోల్పోయాడు, స్థానికులు 108 కి సమాచారం ఇవ్వడంతో ఎమర్జెన్సీ సిబ్బంది విధ్యాసాగర్, ఫైలెట్ రహీమోద్దీన్ నికిత్సకోసం వరంగల్‌లోని ఎంజిఎం హస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. గేదెకు సంబందించిన



లావాదేవీల్లో ఘర్షన జరిగిందని పూర్తి వివిరాలకోసం నిందుతున్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నల్లు తెలిపారు.

## తోట హరీష్ ఆధ్వర్యంలో అంధుల పాఠశాలలో అన్నదానం



**పోచమ్మమైదాన్ డిసెంబర్ 16, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు తోటహరీష్ అమరావతి దంపతుల 11వ పెండ్లి రోజు వేడుకల్లో భాగంగా లూయిస్ అంధుల పాఠశాల ఆటోనగర్ కొత్త వాడలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి, ఆకుతోట శిరీష్ విచ్చేసి వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అంధుల పాఠశాల పిల్లలకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా తోట హరీష్ దంపతులు స్వయంగా పిల్లలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు యెలగం సత్యనారాయణ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామా

**నల్లబెల్లి, డిసెంబర్ 106, ప్రభాతవార్త**
మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా శుక్రవారం పార్టీకి రాజీనామా చేస్తూ తటస్థంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ వ్యక్తి అయినప్పటికి తరుచు గ్రామాభివృద్ధికి తోడ్పడకుండా పలు అవకతవకలకు పాల్పడితే ఈ సంఘటనలపపై సంబందితశాఖ ఉన్నతాధికారులకు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతో పాటు చర్యలు తీసుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో భాగస్వాములమై టిఆర్‌ఎస్ పార్టీ పటిష్టతకు, బిఆర్‌ఎస్ పార్టీకి విధేయులుగా ఉన్న తమను ఆధినాయకత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటు అధికారులు, టిఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు ఈ సంఘటనలపై ఎలాంటి చర్యలకు తీసుకోక పోవడమే రాజీనామాకు కారణమని అందుకోసం గ్రామంలో ఉన్న కార్యకర్తలను మొదలుకొని నాయకుల వరకు రాజీనామా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భగీరథ రావు, పడాల అనిల్, కూస ఆదిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బైరిపాక సుధాకర్, ప్రధాన కార్యదర్శి రమేష్, శ్రీధర్, వార్డు సభ్యులు మోహన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొండోజు వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్ యాదగిరి, మాజీ అధ్యక్షులు కొమరెల్లి, సూరయ్యలతో పాటు వంద మంది పార్టీకి రాజీనామా చేశారు.




## నిత్యవసర ధరలను పరిశీలించిన ఎంఆర్వో



**నెక్కొండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
నెక్కొండ గ్రామంలో గల కిరాణం షాపులో, హోటల్, మాంసం, కూరగాయాలు, పండ్లు ఇతర నిత్యవసర సరుకుల వివరాలను ఎంఆర్వో ఆయ కేంద్రాలను సందర్శించి స్వయంగా తెలుసుకున్నారు. ఇట్టి సందర్భంలో వినియోగదారులకు ఏ విధమైన ధరలు నిత్యవసర వస్తువులపై అందుతున్నాయో తెలుసుకొనుటకు తహసీల్దార్ డీఎస్ వెంకన్న, ఎంఎస్వో హనుమంతునాయక్, గిర్దావరి నరేందర్, ఇతర రెవిన్యూ సిబ్బందితో కలిసి సందర్శించడం జరిగింది. వినియోగదారులకు అందిస్తున్న సేవల గురించి షాపు యజమానులతో చర్చించారు. ఇట్టి రిపోర్టును పై అధికారులకు పంపించారు.

## బీజేపి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

### -సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని పిలుపు




**పోచమ్మమైదాన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం రామ సురేందర్ భవన్ ఉర్సుగుట్ట ప్రాంతంలో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల వహించగా, ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరశధ్రం పాల్గొన్నారు. ఈ సమావేశానికి కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజకీయంగా తెలియదని కాదు పేదరికం పెరిగిపోతుందని అలాగే దేశంలో నిరుద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే నేను కేసీఆర్‌ని కలిసినపుడు రాష్ట్రంలో పేదప్రజలు ఇండ్లు లేక ఇంటి కిరాయి కట్టలేక గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. అని గుర్తుచేశాను. గుర్తుచేయడమేకాకుండా ఖచ్చితంగా ఇవ్వాలన్నపుడు కేసీఆర్ స్పందించారన్నారు. ఈ క ఆర్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూక్య సమ్మయ్య, కుమారస్వామి, సింగారపు బాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా కమిటి సభ్యులు మాలోతు సాగర్ ఆరూర్ కుమార్, సాయన్న, శ్రీధర్ స్వామి, వెంకన్న గుజ్జుల ఉమా బొల్ల సాంబయ్య అక్కినెపెల్లి యాదగిరి ఎండీ. బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఐనవోలు'పోలీస్‌స్టేషన్ ఫోన్ నెంబర్లలో మార్పు

**ఐనవోలు, డిసెంబర్16, ప్రభాతవార్త**
ఐనవోలు పోలీస్‌స్టేషన్ ఫోన్ నెంబర్లలో మార్పు జరిగినట్లు ఎస్సై గుగులోతు వెంకన్న శుక్రవారం తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సమాచారం ఇవ్వడానికి కొత్త ఫోన్ నెంబర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. పోలీస్‌స్టేషన్ ఫోన్ నెంబర్ 8712685030, ఎస్సై ఫోన్‌నెంబర్ 8712685244లను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

పరకాల వార్త

## సీపీఐ నాయకుని కుటుంబానికి పరామర్శ

రాయపర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



సీపీఐ సీనియర్ నాయకులు వీరగంధం నరసింహారావు మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు వీరగంధం నర్సింహారావు(76) గత కొంత కాలంగా అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. మృతి విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు ఆయన స్వగ్రామం అయిన కొత్తూరుకు వెళ్లి నర్సింహారావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి.వెంకట్రాములు, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, పంజాల రమేష్, జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాషుమియా, పనాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కిట్లతో సాధారణ ప్రసవాలకు ప్రోత్సాహం

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వ దవాఖానాలు పటిష్టమై మంచి చికిత్స అందిస్తూ పేదల పెన్నిధిగా మారాయని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆర్మూరు జిల్లా కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న రాచర్ల శాలిని హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి దవఖానాల్లో ప్రసవించిన, పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడంలో నేడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను కలిసి ఆమెను వారి కుటుంబ సభ్యులను అభినందించారు. కేసిఆర్ కిట్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ హాస్పిటళ్లు పటిష్టమయ్యాయని వరంగల్ జిల్లాల్లో ప్రైవేటు, ప్రభుత్వ హాస్పిటళ్లను రివ్యూ చేసినప్పుడు ప్రభుత్వ దవఖానాలల్లో నార్మల్ డెలివరీలు ఎక్కువగా జదరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 80 నుంచి 90 శాతం వరకు ఆపరేషన్లు లేకుండా నార్మల్ డెలివరీలు జరుతుతుండడం ప్రైవేటు హాస్పిటల్లో 60 నుంచి 70 శాతం ఆపరేషన్లు జరుగుతున్నట్లు నివేదిక ఉన్నది భవిష్యత్‌లో ప్రైవేటు హాస్పిటల్లో కూడా సాదారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేటట్లు చూస్తామన్నారు. జిల్లా జడ్జిగా ఉండి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించడం ప్రజలకు ఒక మంచి సందచేశాన్ని అందించి ప్రభుత్వ దవాఖానాలు ట్రిట్మెంట్ బాగా అందిస్తూ.. పేదల పెన్నిధిగా మారాయన్నారు. కేసిఆర్ కిట్ క్రింద ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించడం ప్రజలకు ఒక మంచి సేందేశాన్ని అందించిందిన ప్రభుత్వ దవాఖానాలు ట్రీట్మెంట్ బాగా అందిస్తూ పేదల పెన్నిధిగా మారాయన్నారు. కేసిఆర్ కిట్ క్రింద ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన వారికి 12వేల రూపాయలు అందిస్తున్నారు. దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో కూడా పథకాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, మంత్రి సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు, హాస్పిటల్ సూపరిండెంట్ వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన కుల సంఘాల నాయకులు

రాయపర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల నాయకులు శుక్రవారం హన్మకొండలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్‌లు కావాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి సానుకూలంగా స్పందించి కమ్యూనిటీ హాల్‌లు కట్టిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, సర్పంచ్ లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, టిఆర్ఎస్ మండల నాయకులు ఎల్లమంచి శ్రీనివాస్‌తరెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**-నగర మేయర్ గుండు సుధారాణి**

**-పారిశుధ్య, మంచినీటి సరఫరా పట్టణ ప్రణాళిక విభాగాలపై అధికారులతో సమీక్ష**

పోచమ్మమైదాన్ డిసెంబర్ 16, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో శానిటేషన్, మంచినీటి సరఫరా, టౌన్ ప్లానింగ్ అభివృద్ధి పనుల పురోగతి, తదితర అంశాలపై విభాగాల వారీగా అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించి త్వరితగతిన పనులు పూర్తి చేయుటకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహానగరంలోని 66 డివిజన్లలో మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా నిత్యం పర్యవేక్షించాలని పైప్‌లైన్ లీకేజీలను అధిగమించేందుకు ఎప్పటికప్పుడు బల్దియా పబ్లిక్ హెల్త్ అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. పలు పథకాల క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు టెండర్ అయిన పనులను తక్షణమే ప్రారంభించాలని, పూర్తి కాని వాటికి వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సిటిజన్ చార్టర్‌ను ఖచ్చితంగా ఖచ్చితంగా అమలు చేయాలని, మ్యుటేషన్ ఇతర దస్త్రాలు పెండింగ్‌లో ఉండకుండా పరిష్కరించాలని డిప్యూటీ కమీషనర్లను ఆదేశించారు. రెసిడెన్స్‌కు అనుమతి తీసుకొని కమర్షియల్‌గా వినియోగిస్తున్న భవనాల గుర్తింపు సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. నగరవ్యాప్తంగా పారిశుధ్యం పక్కాగా జరగాలని, చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, కుక్కల, కోతుల పందుల సమస్యలను పరిష్కరించుటకు దశలవారీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఉప కమీషనర్లు అనిసుర్ రషీద్, జోనా, శ్రీనివాస్ రెడ్డి, సీఎంహెచ్‌ఓ జ్ఞానేశ్వర్, సీహెచ్‌ఓ శ్రీనివాస్ రావు, ఎంహెచ్‌ఓ రాజేష్, ఈఈలు బిఎల్ శ్రీనివాసరావు, సంజయ్, శ్రీనివాసరావు, డీఎఫ్‌ఓ శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఈలు రవికుమార్, నరేందర్, సారంగం, సంతోష్ బాబు, రవి కిరణ్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**-అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన ఎమ్మెల్యే నరేందర్ క్యాంపు కార్యాలయం**

**-అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా బాగుండాలి**

**-నియోజకవర్గం అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలి**

**-తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

పోచమ్మమైదాన్, ప్రభాతవార్త





వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎఎస్ఎం కళాశాల వద్ద గల వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించగా అయ్యప్ప నామ స్మరణలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భక్తి పారవశ్యంలో అయ్యప్ప స్వాముల భజనలు పాటలతో ప్రాంగణం దద్దరిల్లింది. అనంతరం అయ్యప్ప స్వాములకు పలు రకాల పిండి వంటలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నా మన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధితో ముందుకుసాగాలని, రాష్ట్రంతో పాటు నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని అలాగే అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఇంత వైభవంగా, విజయవంతంగా జరగడానికి కృషి చేసిన గురు స్వాములు, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ముఖ్య నాయకులు అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం సేవలు

**-మంత్రి ఎర్రబెల్లి, చీఫ్ విప్**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ప్రైవేటు, కార్పరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతా యని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌లు అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ న్యాయస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ సివిల్ జడ్జ్ శాలిని హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసు పత్రిలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయా కర్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి జడ్జి శాలినినీ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సర్కారు దవాఖనాల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం కార్పొరేట్ తరహాలో మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో



నాణ్యమైన వైద్యం అందుతున్నందునడానికి నిదర్శనం ఇదేనని అన్నారు. నార్మల్ డెలవరీలు చేయడానికి వైద్యులు కృషి చేయాలని మంత్రి వైద్యులను ఆదేశించారు.

# బ్యాంకులు లక్ష్యాల వైపు ముందుకుసాగాలి



**-కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను సాది . ఒచాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ మనుమంతు బ్యాంకర్లను ఆదేశి ఒచారు. శుక్రవారం కలెక్టరేట్ మీటి ఒగ్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి చెందిన పొటెన్షియల్ లింక్ క్రెడిట్ ప్లాన్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పంట రుణాల క్రింద 1432 కోట్లు, అనుబంధ రుణాల క్రింద 400 కోట్లు, మొత్తం 4444.46 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. జిల్లాలో రెండవ విడుత రుణ మంజూరు సకాలంలో చేయాలని ఆదేశించారు. గత సెప్టె ఒబర్ వరకు 556.85 కోట్లు వ్యవసాయ పంట రుణాలుగా అందజేయడం జరుగుతుందన్నారు. దీనిలోనే వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలుగా 541 కోట్లతో మొత్తంగా వ్యవసాయ రంగానికి 1178 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ రుణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట రుణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు.

## భూదానం చేసిన దాతలను సన్మానించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
నడికూడ మండలం కౌకొండ వాస్తవ్యులు కీ.శే. లేదెల్ల నిర్మలాదేవి వేణుగోపాల్‌రావుల జ్ఞాపకార్థం వారసులు లేదెల్ల వెంకటేశ్వరరావు, జీవన్ ప్రకాష్ నందకిషోర్ అభివృద్ధి కోసం తమ వంతు కర్తవ్యంగా భావించి సర్వే నెంబర్ 168లోని భూమి కౌకొండ గ్రామానికి 7 గుంటల సర్వాపూర్ గ్రామానికి 4 గుంటల భూమిని దానం చేయడం జరిగింది. స్వగ్రామం అభివృద్ధికి తమవంతుగా 11గుంటల భూమిని దానం చేసిన వారిని అభినందిస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సత్కరించారు. భవిష్యత్‌లో కూడా గ్రామానికి మరిన్ని సేవలను అందించాలని వారిని కోరారు.

## మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్ష



**శాయంపేట, డిసెంబరు 16 ప్రభాతవార్త :**
భారతీయ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ గణిత ఫోరం మండలశాఖ అధ్యక్షులు ఎస్.సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరిగింది. మండలంలో ఉన్న అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. వారిలో ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారు వరుసగా ఎం.రాహుల్(పెద్దకొడెపాక), సాయిప్రకాష్(శాయంపేట బాలుర పాఠశాల), పి.ప్రశాంత్(గంగిరేణి గూడెం ఉననత పాఠశాల), తెలుగు మాధ్యమంలో ఎ.హర్షిత(కేజీబీవీ శాయంపేట), ఎం.దీపిక, ఎం. మోహన్(తహరాపూర్), ఎంజెపీ పాఠశాల నుంచి పి.యశ్వంత్, డి. అఖిరానంద్, ఎం.యశ్వంత్‌లు విజేతలుగానిలిచారు. అనురాధ, రమాదేవి, వెంకటేశ్వరరావు, రవీందర్, సతీష్, గణీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రార్థించే పెదాలకన్నా సాయం చేసే చేతులు మిన్న

**ఎస్ఎం.సి చెర్మెన్ నిమ్మల మనోహర్**

**ఎలుకతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 16:**
ఎల్కతుర్తి మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన కోదాటి శ్రీధర్ రావు అమెరికా ఎన్నారై స్థిరనివాసి జడ్పిహెచ్ఎస్ గోపాలపూర్ విద్యార్ధిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథామ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు వారి ఉన్నత చదువులకు కోసం తన స్వంత కర్చులతో ఎంతవరకైనా చదివించుటకు సుముఖత వ్యక్తం చేశారు. వారి ఆలోచన విధానం గ్రామస్థులు పాఠశాల ఎస్ఎంసిల చైర్మెన్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యార్థులకు ఎన్ఆర్ఐ లోచ్చే ఆర్థిక సాయం అందించి పిల్లల యొక్క ఆలోచన మేరకు, చదువులలో ప్రోత్సహించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎం.భారతి మండల విద్యాధికారి రవీందర్ ఉపాధ్యాయ బృందం తో పాటు సిఆర్పిలు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.




## పెన్షన్లకు ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలి

**సమీక్షా సమావేశంలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి**



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం, అభయహస్తం, వడ్డీలేని రుణాలు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన వంటి వివిధ పథకాల క్రింద కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులపై రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు హరీష్‌రావు, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం మర్రి చెన్నారరెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో సమీక్ష చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులపై ఢిల్లీలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలిచ్చారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు మంజూరు చేసిన ఫ్లడ్ డ్యామేజి, మెయింటెనెన్స్ నిధులు 1867 కోట్ల రూపాయలు పనుల పురుగోతిపై చర్చించారు. గ్రామ పంచాయతీలకు రావలసిన పెండింగ్ బిల్లులు గురించి చర్చించారు. రాభోయే రెండు ఆర్థిక త్రైమాసికాలకు సంబంధించిన నిధులపై అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పెన్షన్లు ఇవ్వడంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా ఈ ప్రక్రియ కొనసాగేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణరావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి సందీప్, సుల్తానియా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం అనఘాష్టమి వేడుకలు: చీఫ్ విప్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
లోక కళ్యాణార్థం హన్మకొండ పట్టణంలో నిర్వహించిన ప్రధాన ఆయుత అనఘాష్టమి వ్రతం బ్రహ్మాండగా నిర్వహించినట్లు ప్రభుత్వ చీఫ్ విప్ ధాన్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వేలాది సంఖ్యలో వ్రతంలో పాల్గొని జగద్గురులు శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ అనుగ్రహం పొందడం జరిగిందని ఆయన అన్నారు. ఈ దైవిక కార్యక్రమం మైసూరు దత్త పీఠాధిపతి పూజ్య శ్రీగణపతి సచ్చిదానంద స్వామాజీ, విజయానంధ తీర్థ గారి రాకతో నగరం మొత్తం ఒక్కసారిగా ఆధ్యాత్మికత పరవలించుకుందన్నారు. అనఘాష్టమి వ్రతాన్ని చాలా గొప్పగా ఎలాటి ఆటంకాలు జగరకుండా నిర్వహించిన నిర్వాహకులకు అధికారులను అభినందించారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై స్పందించిన వీసీ



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :**
విశ్రాంత ఉద్యోగుల సమస్యలకు సానుకూలంగా స్పందించిన వీసీ ఆచార్య టి.రమేష్ శుక్రవారం తనను కలిసిన విశ్రాంత ఉద్యోగులతో మాట్లాడారు. దశల వారిగా సమస్యల పరిష్కారం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆచార్య టి.భాస్కర్‌రావు, ఆచార్యరాజయ్య, ఆచార్య సదానందం, ఆచార్యచొక్కయ్య ఉన్నారు.




# జడ్పీఎస్ఎస్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

తెలంగాణ గణిత ఫోరం వరంగల్ జిల్లా ఆదేశం మేరకు టిఎంఎఫ్ నర్సంపేట మండల శాఖ ఆధ్వర్యంలో జడ్పీఎస్ఎస్ బాలుర ఉన్నత పాంశాలలో జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని మండల స్థాయి గణిత పోటీలు నిర్వహించడం జరిగింది.దీనిలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు 17వ తేదీన జరిగే జిల్లా స్థాయి గణిత పోటీలలో పాల్గొనడం జరుగుతుంది.ఆంగ్ల మాధ్యమం నుండి ఏ నవ్య శ్రీ ప్రభుత్వ హైస్కూల్ నర్సంపేట, ఎం. కేశవ జడ్పీఎస్ఎస్ మాదన్నపేట్, ఏ. సాత్విక జడ్పీహెచ్ఎస్ కమ్మపల్లి, ఈ. స్పందన జడ్పీఎస్ఎస్ మహేశ్వరం, సిహెచ్ సిద్ధు జడ్పీఎస్ఎస్ ఇటుకలపల్లి, తెలుగు మాధ్యమం నుండి అబ్దుల్ మతిన్ జడ్పీఎస్ఎస్ బాయ్స్ నర్సంపేట, యు.శాంభవి జడ్పీఎస్ఎస్ బాయ్స్ నర్సంపేట, ఎం. స్రవంతి జడ్పీహెచ్ఎస్ లక్నపెల్లి.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు కె.శ్రీనివాసచార్యులు, సెక్రటరీ వీరన్న, రాములు, కోశాధికారి శ్యాంప్రసాద్ మరియు మహిళా కోశాధికారి వాణి పాల్గొన్నారు.





### నెక్కొండలో....

రామానుజన్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన గణిత ప్రతిభ పరీక్షలలో టీఎం, ఈఎంల నుండి విజేతలు ఎస్ అక్షయ, వివేక్, వాసు, వర్షిత అమృత, అక్షిత, వివేక్, వాసు, వర్షిత, అమృత, అఖితలను విజేతలుగా ప్రకటించి వారికి షీల్డ్‌లు ప్రసంశా పత్రాలు పీజీహెచ్ఎం రంగారావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత ఎం.రమేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, రవీంద్రనాథ్‌లు, ఉపాధ్యాయులు కుమారస్వామి, వైవీఎన్ చారి, మల్లికార్జున్, లోకేష్, కృష్ణవేణి, ప్రమోద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపురంలో...

ఖానాపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మండల గణిత పోటీ పరీక్షను హెచ్ఎం రాజేందర్ అధ్యఓతన నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండల నోడల్ అధికారులు మంగ్యా వెల్లడించారు. ఈ పోటీల్లో ఖానాపురం జడ్పిహెచ్ఎస్ విద్యార్థి కే.ఫణీత్, బుదరావుపేట మోడల్ స్కూల్ విద్యార్థి కే. ఉమేష్ కే.సౌమ్యలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తెలుగు మీడియంలో ఏ.మానస, మంగళవారిపేటకు చెందిన ఎల్.వంశీ, అశోక్‌నగర్‌కు చెందిన టీ. రవళిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగు భూమి పోయిందంటూ రైతు ఆవేదన

## న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ఏళ్ల తరబడిగా కాస్తులో ఉంటున్న తన భూమి అక్రమంగా మరొకరికి పోయిందంటూ ఓ పేద గిరిజన రైతు లబోదిబోమంటున్న సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు హర్యానాయక్ తండాలో నెలకొంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన బాదావత్ చత్రు అనే రైతుకు తన వంశ పారపర్యంగా సాగు భూమి ఉందన్నారు. ఇట్టి భూమి సర్వే నెంబర్ 24/1/అలో 18 గుంటలు, సర్వే నెంబర్ 274లో 22 గుంటలు ఉందన్నారు. ఇట్టి భూమి 2016 ధరణిలో సైతం నమోదైందన్నారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో దరఖాస్తు చేసుకున్న రైతుల భూములను గుర్తించి పూర్తి హక్కులు కల్పించ సగింది. ఇదే క్రమంలో తన భూమి తనకు వస్తుందనుకున్న బాదిత రైతుకు తీవ్ర నిరాషే ఎదురైంది. ఇతని పేరు మీద పట్టా రావాల్సిన భూమి ఇదే గ్రామా శివారు మరో తండాకు చెందిన భూక్య చక్రు పేరా వచ్చిందన్నారు. అంతేగాక మరో సర్వే నెంబర్ 288/అలో ఉన్నటువంటి 36 గుంటల భూమి నేటికి హోల్డ్‌లోనే ఉందన్నారు.

### అధికారులు అన్యాయం చేశారు....

కాగా అప్పటి రెవిన్యూ అధికారులు తనకు అన్యాయం చేశారంటూ బాదిత రైతు వాపోయాడు. సదరు వ్యక్తి సైతం తన భూమి తనకు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. దీంతో భూమిపై హక్కులు లభించక ప్రతి యేటా రెండు పర్యాయాలు ప్రభుత్వ ప్రోత్సాహకం అందకుండా పోయిందన్నారు. ఇదే విషయంపై పలుమార్లు సంబందిత అధికారులను అడిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కాస్తులో ఉన్నవారి భూములను వారికే వచ్చేటట్లు చేయాల్సిన అదికారులు ఇలా చేయడం పట్ల తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

### న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు....

కాగా భూమి కోల్పోయిన బాదితుడు తనకు జరిగిన అన్యాయంపై మరోసారి పోలీసులకు విన్నవించుకున్నారు. మేరకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గతంలో ఉన్నటువంటి రెవిన్యూ రికార్డులను పరిశీలించి తనకు న్యాయబద్దంగా రావాల్సిన భూమిని తనకు వచ్చేలా చేయాలన్నారు. అంతేగాక సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాదితుడు ఫిర్యాదు పేర్కొన్నారు.

# జయముఖిలో నేషనల్ ఎనర్జి వేడుకలు



చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నేషనల్ ఎనర్జి కన్సర్వేషన్ డే 2022 వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్నోవేషనల్ కౌన్సిల్, ఇంజనీరింగ్ ఎలక్ట్రిక్ విభాగం ఐఈఈఈ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. ఇందులో విద్యుత్ డీఈ జాటోతు హర్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎలక్ట్రికల్ వాడకం ఎక్కువైందన్నారు. ఎలక్ట్రికల్ ఎనర్జిని కాపాడుకోక పోతే భవిష్యత్‌లో ఎన్నో ఇబ్బందులు వస్తాయన్నారు. అలాగే వ్యవసాయ, పారిశ్రామిక రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఎంతో అవసరం అన్నారు. దీనిపై మరింత అవగాహన పెంచుకొని నూతన అవిష్కరణల వైపు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస రావు, మహేష్, లోకనాథరావు, హమీద్‌పాషా, రజినీకుమార్ పాల్గొన్నారు.

# మూడో రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మె




నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

పట్టణంలో సివిల్ సప్లే గోదాం యందు నర్సంపేట డివిజన్ అధ్యక్షులు గడ్డి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మూడో రోజు నిరవదిక సమ్మె కొనసాగింది. ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ అనుబంధ సంస్థగా రాష్ట్ర సివిల్ సప్లే సంఘం అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో చేసుకున్న ఒప్పందం జీవోను వెంటనే విడుదల చేయాలని, జనవరి 1 2023 సంవత్సరం పెంచిన రేట్లు వర్తింప చేయాలన్నారు. ఇన్సురెన్స్ హెల్త్ కార్డు విడుదల చేయాలన్నాని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో కే.మల్లయ్య, కే.నర్సింగం, ఎం.రవి, టి.కుమార్, జీ.కుమారస్వామి, మహేందర్, నాగేశ్వరరావు, ఆర్.సతీష్, బి.కిషోర్, బి.ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలే లక్ష్యంగా జిల్లా ప్లీనరీ సమావేశాలు

## ఎంసిపిఐ(యు) ర్రాష్ట కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ



నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాల బలోపేతానికి ఎంసిపిఐ(యు) జిల్లా ప్లినరీ సమావేశాలు ఈ నెల 20,21 తేదీలలో వరంగల్ సగరంలో జరుగుతున్నాయని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ తెలిపారు.శుక్రవారం నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో కామ్రేడ్ జన్ను జమున అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రచార కరపత్రాలను అవిష్కరించారు.అనంతరం వంగల రాగసుధ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జిల్లా ప్రజానీకానికి ఒరిగింది ఏమి లుదని ప్రచార ఆర్భాటాలు రాజకీయ ప్రయోజనలే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలన కొనసాగుతుందని ఇచ్చిన హామీలను విస్మరించారని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆమె వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో ప్రజలకు ఉద్యమాలు తప్ప గత్యంతరం లేదని అందుకోసం నిర్మాణాత్మక పోరాటాలు చేపట్టేందుకు ఎంసిపిఐ(యు) కృషి చేస్తున్నదని ఈ క్రమంలో వరంగల్ పట్టణంలోని ఓంకార్ భవన్ ఆవరణలో జరుగుతున్నాయని ఎంపికైన పరిధిలో సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు నకినబోయిన మహేష్, చొప్పరి సదానందం, జన్ను బాబు, భవాని, అఖిల్, సంపత్,పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి



దుగ్గొండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెఎసి నాయకులు గోపు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెడ్లకు కొంత మంది రెడ్లు కనీస వసతులు లేకుండా దీన స్థితిలో ఉన్నారన్నారు. అగ్ర వర్ణం పేరుతో విద్య, ఉద్యోగాలకు దూరం అవుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందక దూరం అవుతున్నామన్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన రెడ్డి విద్యార్థులకు రూపాయలు 20లక్షలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు. ఇచ్చిన హామీని మరిచిపోయారన్నారు. ఈ నెల 29న కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. గ్రామాల నుండి రెడ్డి అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం నాయకులు చల్లా నర్సింహారెడ్డి, వీరారెడ్డి, ఎడ్ల సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యపేటతండాలో మినిక్రిస్మస్ వేడుకలు

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని సూర్యపేటతండా గ్రామంలో శుక్రవారం మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దక్షిణ ఇండియా సంఘం కరీంనగర్ అధ్యక్ష మండల బిషప్ డా.కే.రూబెన్ మార్కు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అలాగే నిరుపేదలకు దుప్పట్లు, దుస్తూలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ నిరుపేదల కరుణించే యేసుక్రీస్తును ఎల్లప్పుడు ఆరాధించాలన్నారు. ప్రతి ఒక్కరు శాంతి, ప్రేమ, దయను అలవర్చుకోవాలన్నారు. మినిస్ట్రియల్ సెక్రటరి కనక రత్నం, రెవ.బాబురావు, రెవ.ఆకుల అశోక్‌గౌడ్, రెవ.సహోదర్, ప్రసాద్, దయాకర్, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, భద్రు, రమేష్ పాల్గొన్నారు.




## పెద్దల చేయూతతో భారాస ప్రగతికి బాటలు

**-మండల ప్రెసిడెంట్ మల్లయ్యన్న సన్మానించిన జడ్పీచైర్మన్**

**-మండల ప్రెసిడెంట్‌గా మల్లయ్య నియామకం హర్షం**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

పెద్దల చేయూతతో భారాసకు ప్రగతి బాట వేస్తానని కొత్తగా నియామకమైన దండుగల మల్లయ్య అన్నారు. మండలం నాయకులతో కలిసి జడ్పీచైర్మన్ ఆధ్వర్యంలో మండల ఇంచార్జ్‌లతో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాడ్వాయి మండలానికి కొత్తగా నియామకమైన మండల ప్రెసిడెంట్ దండుగల మల్లయ్యను ములుగు జడ్పీచైర్మన్ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తప్రెసిడెంట్ మల్లయ్య మాట్లాడుతూ .. పెద్దల చేయూత వలన తాను ప్రగతిబాటలు వేస్తానని, అంతేకాకుండా కార్యకర్తలకు వెన్నంటి ఉండి పనిచేస్తానని అన్నారు. మండల ప్రెసిడెంట్‌గా తాను నియామకం కావడం, కార్యకర్తలు, సీనియర్ నాయకులు అందరూ హర్షం వ్యక్తం చేయడం ఎంతో బాగుందని అన్నారు అంతేకాకుండా కంటికి రెప్పవలే కాపాడుతా .. కష్టపడి పనిచేస్తానని పెద్దల ఆశీర్వాదమే శ్రీరామరక్షగా భావిస్తానని తెలిపారు. ఆయన వెంట గ్రంథాలయ చైర్మన్ గోవిందనాయక్, తాడ్వాయి మండల ఇంచార్జ్ మధుకర్‌రెడ్డి, సీనియర్ నాయకురాలు ముంద్రాతి రాజశ్రీ, ఆలెం శోభ, మహ్మద్‌రఫీహుస్సేన్, ఎస్.సమ్మయ్య, సీనియర్ నాయకుడు గుర్రం సమ్మిరెడ్డి, బీసీ సెల్ మండల అద్యక్షుడు ఆలేటి కృష్ణ, ఇర్పా రఘు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలను ఆకస్మికంగా తనికీ చేసిన పీవో

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

వెంకటాపురం మండలంలోని ఏహెచ్ఎస్ ఆశ్రమ హైస్కూల్ (జి) చిరుతపల్లి పాఠశాలలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులచే స్వయంగా పాఠ్యపుస్తకాలను చదివించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి విద్యార్థి పాఠశాలకు ప్రతి రోజు హాజరయ్యే విధంగా ఉపాద్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్య మైన భోజనాన్ని అందించాలని పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా లేదా అని, వైద్యం అందుతున్న తీరును అక్కడి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్‌ను పరిశీలించి మలేరియా , డెంగ్యూ కిట్స్ మరియు అందుబాటులో ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం వాజేడులో ఉన్న టువంటి మినీ గురుకులం పాటశాలను సందర్శించి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, విద్యార్థుల విద్యా బోధన తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.



## సివిల్ కార్మికులకు దీక్షకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాం వద్ద తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ గత మూడు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట మట రఘు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం రఘు మాట్లాడుతూ హమాలీ కార్మికుల న్యాయమై డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రంథాలయానికి నిధులు కేటాయించాలని పీవోకు వినతి

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని గ్రంథాలయానికి ఫర్నీచర్ మరియు



మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరుతూ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ శుక్రవారం ఐటీడీఏ పీవో అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

*దేవరుప్పుల, డిసెంబరు16 ప్రభాతవార్త :*

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచనమేరకు కడవెండి గ్రామంలో



కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు గ్రామసర్పంచ్ పోతిరెడ్డి బెత్లెన, ఉపసర్పంచ్ కాశబోయిన నగేష్ తెలిపారు. ఈసందర్భంగా లబ్ధిదారులు గోరుకంటి అఖిల, రజిత, పడమటింటి స్వాతి, అందాలు, భాషపాక శ్రావణీ, లక్ష్మీలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్, రైతు కోఆర్డినేటర్ పోతిరెడ్డి లీనారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ భాషపాక భిక్షపతి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన బ్యాంక్ స్ట్రీట్

*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని బ్యాంక్ స్ట్రీట్‌లోని మాజీ జడ్పీటీసీ బొల్లంపద్మ నివాసంలో శుక్రవారం అయ్యప్ప భక్తులు పాల్గొని అయ్యప్పస్వామి నామస్మరణ చేస్తూ భక్తిపారవశ్యంలో మునిగి తేలారు. అదేవిధంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్పస్వాములు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలదారులతో బ్యాంక్ స్ట్రీట్‌లో సందడి వాతావరణం నెలకొంది.



## బీరెల్లి సాత్విక చిరస్మరణీయురాలు

**సామాజిక సేవకు అంకితమైన సాత్విక చారిటబుల్ ట్రస్టు, ఎస్పీ చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ**

**ములుగు అడిషనల్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్**

*వెంకటాపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :*

చిన్న తనంలోనే అమరత్వం పొందిన బీరెల్లి సాత్విక చిరస్మీరణీయురాలని ములుగు ఏఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ అన్నారు. సాత్విక స్మారకార్థం బీరెల్లి సాత్విక చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాల విదా ్యరు ్థలకు ఏఎస్పీ చేతుల మీదుగా నోటు పుస ్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్కులను పంపిణీ చేశారు. సాత్విక పుట్టిన రోజును పురస్కరించుకొని సుమారు రూ. 50 వేలు నోటు పుస్తకాలను విద్యార్థులకు అందించడం విశేషమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ అధికారులు పంకజ్, సంకీర్తన్, ములుగు సిఐ రంజిత్ కుమార్, వెంకటాపూర్ ఎస్సై ఎస్. కె తాజొద్దీన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, సర్పంచ్ గట్టు కుమార స్వామి, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బండి సురేష్, రాందేవ్, బిజెపీ సీనియర్ కారుపోతుల యాదగిరి గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బంజరుపల్లి పాఠశాల నిర్వహణ భేష్

**ప్రోత్సాహకంగా వాల్ క్లాక్ అందించిన స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎస్. వీరెందర్**

*ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :*

ఎఫ్ఎల్ఎన్ నెలవారీ సందర్శనలో భాగంగా ఎంపీపీఎస్ బంజరుపల్లి



పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎస్. వీరేందర్ శుక్రవారం సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ఎంతో నిబద్ధతతో పాఠశాలను నిర్వహిస్తున్నారు. తోటి సహచర ఉపాధ్యాయినీ మర్రిపల్లి శ్రీలత సైతం విద్యార్థుల అభివృద్ధికి కృషి చేడం తమ స్వంత ఖర్చులతో విద్యార్థులకు స్మార్ట్ టీవి కొనుగోలు చేసి డిజిటల్ బోధన చేయడం పట్ల వీరెందర్ అభినందించారు. ఉపాధ్యాయులు చేసిన కృషిని అభినందిస్తూ పాఠశాలకు తమవంతుగా గోడ గడియారం అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు మర్రిపల్లి శ్రీలత, సీఆర్పీ నర్సింగ్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని కంపెల్లి భాగ్య ఇంటి వద్ద పేకాట ఆడుతున్న వ్యక్తులను సీఆర్‌పీఎఫ్ పార్టీతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రామారావు, కానిస్టేబుళ్లు శ్రీనివాస్,ధృవ, నాగలక్ష్మీ శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 2850 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో మంతెన ఉమేష్, పెనుగొండ శివ ప్రసాద్, కుదురుపాక గిరిబాబు, మంతెన సతీష్, పర్వతాల రమేష్, కంపెల్లి భాగ్యలను అ రెస్టు చేసి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

# నిరుద్యోగులకు వరం... సీఎస్‌సీ కేంద్రాలు

## ఆస్పిరేషనల్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు

## భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో 100 ఏర్పాటు





**భూపాలపల్లి, ప్రభాతవార్త**

ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సేవలను, పథకాలను, అత్యవసర సేవలను పెరుగుతున్న సాంకేతికతను దేశంలోని మారుమూల గ్రామాలకు చేరవేయాలనే దృఢ సంకల్పంతో భారత ప్రభుత్వం డిజిటల్ ఇండియా నినాదంతో కామన్ సర్వీసెస్ సెంటర్‌లను దేశమంతా ఏర్పాటు చేయటం జరుగుతున్నది. దేశంలోని ప్రాంతీయ, భౌగోళిక, భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని అందించే పాన్ ఇండియా నెట్‌వర్క్ దీని కోసం సీఎస్‌సీ ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే ఎటువంటి ప్రభుత్వ సేవలకైనా డిజిటల్ విధానంను అందించటం వలన ప్రజలలో అవగాహన కల్పించి వారిక డిజిటల్ అక్షరాస్యులుగా చేయటంతో పాటు మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్, సాంఘీక భద్రత వంటి అనేక ప్రయోజనాలు కల్పించటం కోసం కేంద్ర ప్రభుత్వం ఐటి మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో సీఎస్‌సీ అనే ప్రత్యేకమైన విభాగంను ఏర్పాటు చేసింది. దీని ద్వారా గ్రామాల్లో విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రైనర్ (విఎల్‌ఈ) గ్రామ స్థాయి వ్యవస్థాకుడు నియమించి వారి ద్వారా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలను సులభతరం చేస్తుంది.

**నీతి అయోగ్ ఆదేశాల మేరకు...**

రోజు రోజుకు మారుతుననన డిజిటల్ టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఆస్పిరేషనల్ జిల్లాల్లో నీతి ఆయోగ్ ఆదేశాల మేరకు సీఎస్‌సీ వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా మారుమూల గ్రామాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించటంతో పాటు ఈ గవర్నెన్స్ సేవలను అందిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద మోడల్ సీఎస్‌సీ ఐసిటి కేంద్రాలను నెలకొల్పటం జరుగుతున్నది. ఆస్పరేషనల్ జిల్లాగా జయశంకర్ భూపాలపల్లి, ములుగు అవకాశం లభించగా 100 మోడల్ సీఎస్‌సీ ఐసీటీ కేంద్రాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలను అందించటం కోసం ఏర్పాటు చేస్తున్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న ఈ కేంద్రాల వలన భవిష్యత్ మంచి ఫలితాలు వస్తాయని రానున్నాయి. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఎఫ్‌పిఓలతో కల్సి రైతు మిత్ర కేంద్రాలుగా రైతులకు కావల్సిన అవసరాలను తీర్చడానికి మోడల్ సీఎస్‌సీ కేంద్రాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఈ ప్రాజెక్టును జిల్లా అధికారులు జిల్లా పరిశ్రమల శాఖ మరియు బ్యాంకింగ్ కంట్రోలేర్స్ జిల్లా బ్యాంకర్ల సమావేశంలో ఆమోదం తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద ప్రాజెక్టు ఖర్చులో 15 నుండి 35 శాతం వరకు లబ్ధిదారులు ప్రభుత్వం నుండి రాయితీ పొందే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంను జాతీయ స్థాయిలో ఖాధీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ అమలు చేస్తుంది. ఈ ప్రాజెక్టు కింద గ్రామాల్లో యూనిక్ మోడల్లో ఉన్న ట్రీ మోడ్యూలర్ పోర్టబుల్ క్యాబిన్‌తో పాటు ప్రజలకు సేవలందించటం కోసం కావలసిన టెక్నికల్ పరికరాలను కూడా అందిస్తారు. 2.5 లక్షల ప్రాజెక్టు విలువలో 35 శాతం అంటే 87,500 సబ్సిడి రూపంలో అందిస్తారు. 5 శాతం మార్జిన్ మనీ 12,500 కట్టాల్సి ఉంది. మిగతా రుణంను ప్రతి నెల ఈఎంఐ రూపంలో 4 వేల నుండి 5 వేల వరకు చెల్లించాలి.

**మోడల్ సీఎస్‌సీ కేంద్రాల ఉద్దేశ్యం...**

ఈ మోడల్ ఐసిటి కేంద్రాల ద్వారా ఒక సంవత్సరంలో గ్రామంలోని జనాభా ఆధారంగా అర్హులను గుర్తించి సర్వే చేసి ప్రతి పౌరున్ని కుటుంబంలో అర్హులైన ప్రతి ఒక్కరిని సాంఘీక భద్రతలో ఆర్థిక సమ్మేళనం డిజిటల్ లెటరసీలో ప్రత్యేక పోర్టల్లో నమోదు చేయటం జరుగుతుంది. దీనీ ద్వారా నూరు శాతం సాంఘీక భద్రత సాధ్యపడుతుంది. ఒక్కో జిల్లాలో 100 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించటం కోసం 100 గ్రామాల్లో మోడల్ సీఎస్‌సీ కేంద్రాలను అందుబాటులోకి వస్తాయి. దీంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచటంతో పాటు గ్రామీణ ప్రాంతంలో సేవలను అందించటం జరుగుతుంది. రిమోట్ ఏరియాల్లో ఉన్న ప్రజలకు ఈ గవర్నెర్స్, భ్యాంకింగ్ సేవలు మెరుగుపడతాయి. ఈ మోడల్ ఐఐటి కేంద్రాలు సీఎస్‌సి ఎఫ్‌పిఓల ద్వారా రైతులకు కావల్సిన వ్యవసాయ పరికరాలు అందించటం. రైతుల ఉత్పత్తులను రూరల్ ఈకామర్స్ నేరుగా మార్కెటింగ్ చేయుటకు కేవికే రైతు మిత్ర శిక్షణ కేంద్రాల ద్వారా సాయిల్ టెస్ట్ లాబ్‌లను ఏర్పాటు చేసి రైతులకు శిక్షణ సహకారాలను అందించటం జరుగుతుంది.

**ఆస్పీరేషనల్ జిల్లాలో 100 మోడల్ సీఎస్‌సీ కేంద్రాలు....ప్రాజెక్టు జిల్లా ఇంచార్జీ బేతోజు హరిక్రిష్ణకుమార్**

తెలంగాణ రాష్ట్రంలో నీతి అయోగ్ వెనుకబడిన జిల్లాలుగా గుర్తించిన జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఆసీఫాబాద్, భద్రాద్రికొత్తగూడెంతో పాటు మరికొన్ని జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రూపకల్పన చేయటం జరుగుతున్నది. దేశంలో మొదటి సారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఆదేశాల మేరకు ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేయటం జరిగింది. ఇటివల కేంద్ర సీఎస్‌సీ కార్యాలయం న్యూడిల్లీలో జరిగిన బోర్డు సమావేశంలో ఈ ప్రాజెక్టును అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని తీర్మానించారు. మోడల్ సీఎస్‌సీ సెంటర్ ప్రాజెక్టు ఇటివల తెలంగాణ ఐటి అసోసియేషన్ హైదరాబాద్ టి హబ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో సోషల్ ఎంటన్యూయర్షిప్ ప్రమోటర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును తనకు దక్కటం పట్ల సంతోషం వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో 100 మోడల్ సీఎస్‌సీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపోందించగా ఇప్పటివరకు 30 కేంద్రాలకు రుణ మంజూరు కాగా మిగతా 70 సీఎస్‌సీ కేంద్రాల రుణ వితరణ కోసం సిద్దంగా ఉన్నాయి.. ఇటివల ఈ ప్రాజెక్టు దేశ వ్యాప్తంగా అమలు చేసేందుకు వీలుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ప్రతినిధి బృందం వచ్చి పర్యటించటం జరిగింది. త్వరలో దేశ వ్యాప్తంగా అమలు కానున్నాయి.

# బంగారు పతకం అందుకున్న శాంతి కుమార్

**నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎంసి మెంబర్ నాడెం శాంతి కుమార్ చేపట్టిన సేవా కార్యక్రమాలు కరోనా సమయంలో రక్తదానం, కరోనా కిట్లు, పేదలకు నిత్యవసర సరుకులు, అన్నదానం కార్యక్రమం, రెడ్ క్రాస్ శాశ్వత మెంబర్షిప్ డ్రైవ్ పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా బంగారు పతకం అవార్డు వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ ఎంసి మెంబర్ నాడేం శాంతి కుమార్ అందుకున్నారు.

# గుప్తనిధుల తవ్వకాల్లో తొమ్మిది మంది అరెస్ట్



**మహముత్తారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలో ఈనెల 6నుండి 7వరకు అర్ధరాత్రి ప్రాంతంలో సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని మద్దిమడుగు గ్రామ సమీపంలోని ఇప్పచెట్ల కింద చిట్యాల గుట్టల గంగారం చల్వాయి కాల్వపల్లి గ్రామాలకు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు కొంయతంది గుప్త నిధులు తవ్వినారాని మద్దిమడుగు గ్రామస్థులు సింగారం సర్పంచ్ భర్త నర్సయ్యకు ఈనెల 15న సమాచారం అందజేసినట్లు తెలిపారు. దీంతో అట్టి స్థాళ్లన్నీ పరిశీలించి గుప్త నిధులు తవ్విన వారి వివరాలు తెలుసుకొని 16న మహముత్తారం పిఎస్‌లో వారి పైనా ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ జే.రమేష్ సంఘటన సంథలాన్ని పరిశీలించారు.

ఈమేరకు గుప్తనిధులు తవ్విన వారు చెర్ప రామ్మూర్తి, చెర్ప పాపారావు, మడకం సంతోష్, ఆలం నారాయణ, సిద్ధబోయిన బతుకయ్య, బొచ్చు హరిబాబు, బొచ్చు చిట్టబాబు, గోడే తిరుపతి, మడకము ఎర్రయ్యలపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు.

# నర్సరీల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ శశాంక

**గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

గ్రామాలలో నర్సరీల నిర్వహణను సక్రమంగా చేపట్టి హరితహారానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామంలోని పంచాయతి నర్సరీని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సంవత్సరం నర్సరీలలో వెదురు, కలబంద మొక్కల పెంపకానికి ప్రాధాన్యతనివ్వడం జరిగిందని, అయితే మామిడి, కొబ్బరి, తులసి, జామ వంటి మొక్కల పెంపకాన్ని కూడా చేపట్టాలని సూచించారు. అన్ని నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ త్వరితగతిన పూర్తి చేయించాలని సర్పంచ్‌లను, కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాని ్న సందర్శించిన కలెక్టర్ ధాన్యం కుప్పలను పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని కాంటా వేయడం, బ్యాగింగ్ చేయడం, ట్రాన్స్‌పోర్టు చేయడం తదితర విశయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అక్కడి ప్రజాప్రతినిధులను కోరారు. తదనంతరం ఆ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రజాప్రతినిధులతో కలిసి వాలీబాల్ క్రీడ ఆడారు. యువత కొరకే ప్రభుత్వం గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నందున వాటిని సది ్వనియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆ పక్కనే ఉన్న పిహెచ్‌సిని సందర్శించిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ ప్రాంతం నుండి డెలివరీల కొరకు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి కాకుండా గూడూరులోని సిహెచ్‌సికి తరలించేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో షెడ్డు, టాయిలెట్ ట్యాంకు నిర్మాణాలను ఐటిడిఎ ద్వారా చేపట్టే విధంగా నివేదికలు సమర్పించాలన్నారు.





**చేతి వృత్తులను ఉపాధిమార్గాలుగా ఎంచుకోవాలి: కలెక్టర్**

పొదుపు సంఘాల మహిళలు తమకు వచ్చిన చేతి వృత్తులను ఉపాధి మార్గంగా ఎంచుకోవాలని, తాము తమ నైపుణ్యంతో తయారు చేసిన వస్తువులను మార్కెట్ చేసుకోవాలని, అప్పుడే మహిళలు ఆర్థికంగా రాణించగలుగుతారని కలెక్టర్ శశాంక అన్నారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన స్వర్ణభారతి గ్రామైక్యసంఘం సభ్యులు హస్తకళల అభివృద్ధి సంస్థ ద్వారా పొందిన శిక్షణ ఆధారంగా తయారు చేసిన వెదురు వస్తువులను శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రామైక్య సంఘ భవనాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ మహిళలు తయారు చేసిన వెదురు వస్తువులను చూసి అభినందించారు. ఈ సందర్భంగా మహిళలు కలెక్టర్‌కు వెదురుతో చేసిన ఫ్లవర్‌వాజ్‌ను బహుకరించారు. మహిళలు వ్యాపార దృకృథంతో ఆలోచించి అడుగులు వేయాలన్నారు. శిక్షణ ద్వారా ఏ వస్తువులు తయారు చేసినా దానిని మార్కెటింగ్ చేయాలని, లేకుంటే మహిళలు పడిన శ్రమ, పెట్టిన పెట్టుబడి వృధా అవుతుందన్నారు. కలెక్టర్ పర్యటనలో డిఆర్‌డిఎ పిడి సన్యాసయ్య, డిపిఎం నళిని, టిడబ్ల్యుడిడి ఎర్రయ్య, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎపిఎం రవీందర్, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, డిసిఓ ఖుర్షీద్, సివిల్ సప్లయ్ డిఎం కృష్ణవేణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డి, వైస్‌ఎంపిపి వీరన్న, సర్పంచ్‌లు రమేష్‌నాయక్, తులసీరాంనాయక్ పాల్గొన్నారు.

# మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యత

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్**



**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 16:** మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచి ంచారు. మహిళ పోలీస్ స్టేషన్లు షీ టీమ్స్ బరోసా ఏహెన్టిటు విభాగాల ఇంచార్జ్ అధికారు లతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మహిళ సంబంధిత విభాగాల పని తీరు ఆయా విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది పని తీరును క్రైమ్ ఆపరేషన్స్ అదనపు డిసిపి పూష్పా రెడ్డి పోలీస్ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తప్పి పోయిన మహిళలు బాలికలను అచూకి కనుగో నేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని క్రైమ్ విభాగం సేవలను కూడా వినియోగించు కోవాల్సి వుంటుందని ఫోక్సో కేసుల్లోని నిందితులకు శిక్షపడే విధంగా బరోసా విభాగం పనిచేమడంతో పాటు కేసులు కోర్టులో కొట్టుడుపొతే వాటికి గల కారణాల పై అధికారులు విశ్లేషణ జరపాలని మహిళల పై లైంగిక దాడులు వేధింపులకు గురి చేసిన వానిపై కఠినంగా వ్యవహరించాలని లైంగి క దాడులకు అత్యంత సమీప వ్యక్తులే పాల్పడు తూన్నారని ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా సోషల్ మీడియా వేధికగా చేసుకొని ప్రచారం చేసి ప్రజలను చైతన్య వంతులను చేయాలని అన్నారు. మహిళ పోలీస్ స్టేషన్లు గొడవలతో సాగిపోతున్న భార్య భర్తల జీవితాలను నిలబెట్టి సమస్యతో పోలీస్ స్టేషన్కు వచ్చిన భార్య భర్తలను రాజీమార్గంలో కలిపేందుకు ప్రయత్నిం చాలని అన్నారు. మహిళలకు రక్షణగా నిలిస్తూ వారి ఇచ్చిన ఫిర్యాదులపై కేసులును నమోదు చేయాలని రాబోవు రోజుల్లో మహిళల భద్రత కోసం వరంగల్ సోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్ లను బలోపేతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా ఇన్స్ పెక్టర్లు సువర్ణ సుజాత మహిళా సోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు కుమారస్వామి, ఉస్మాన్ షరీఫ్, షీ టీమ్ ఇన్స్ పెక్టర్ సంజీవ్, భరోసా మహిళా పోలీస్ స్టేషన్ ఏహెన్టియూ షీ టీమ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# అనారోగ్యంతో ఉన్న పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి



**హసనపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 16:** గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ హసన్పర్తి కేంద్రానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన వేల్పుల పెద్ద రవీందర్ అలాగే అనారో గ్యంతో బాధ పడుతున్న పిట్టల ముక్తేశ్వర్, పెద్ద మ్మ రవీందర్ ల విషయం తెలుసుకున్న వర్ధన్న పేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ స్దానిక నాయకులతో కలిసి పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేజేశారు. కార్యకర్తలకు నాయకులకు అన్ని వేళలా తోడుంటానని కష్ట సుఖల్లో పాలు పంచుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్దానిక డివిజన్ ప్రెసిడెంట్ పాపిశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, డివిజన్ యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్, వీసం సురెందర్ రెడ్డి డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

**శంకు స్దాపనలు చేసిన ఎమ్మెల్యే అరూరి**



**హసనపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 16** వర్ధన్నపేట నియోజ కవర్గాన్ని అన్ని రంగాలలో అగ్ర భాగన నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నానని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 1వ 66వ డివిజన్ పరిధిలో కోటి ఐదు లక్ష్యలతో చెప్పటిన సిసి రోడ్డు సైడ్ డ్రైన్లు వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభోత్స వాలు శంకు స్దాపనలు చేశారు. అనంతరం హసనపర్తి లోని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏక్కడ లేనటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. ప్రజా సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని రైతు బందు రైతు భీమా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు కేసీఆర్ కిట్ వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటికి అందిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు దేశ ప్రజలకు అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ జాతీయపార్టీకి రూపకల్పన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, బిఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ పాపిశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, డివిజన్ యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్, వీసం సురెందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దమ్మ నరసింహ రాములు, బొక్కకుమార్, వీసం రవిందర్ రెడ్డి, బోడ యుగెందర్, డివిజన్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరలు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుపై శిక్షణ కార్యక్రమం

**కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల డా.రాజన్న**



**మాముునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 16** శుక్రవారం రోజున మామూ నుర్ లోని కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి ప్రధాన శాస్త్ర వేత్త డా.ఎస్ రాజన్న ఆధ్వరంలో రూరగాయల సాగుపై నైపుణ్యభివృద్ధి శాక్షణా కార్యక్రమం నిర్వభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు విదిగా పెరట్లో కూరగాయల సాగు చేపట్టాలని తద్దారా ఆరోగ్యమైన కూరగా యలను ఖర్చులేకుండా నెంచుకోవచ్చని ఆర్ధక బారం తగ్గించుకోవచ్చని అన్నారు. కూరగాయలలో ఆరోగ్యానికి కావాల్సిన పీచు పధార్ధాలు ఫోష కాలు పొందవచ్చని తెలిపారు. ఈ శిక్షణలో కూరగాయల సాగు రైతులు క్షేత్రాన్ని సంధర్శించి బెండ, సోర, బీర, సాగుపు చూశారు. ఈ కార్యక్ర మంలో డా.పి.హెచ్ సౌమ్య, డా.శశాంక్, కిరణ్, గణేశ్, పాల్గొన్నారు.

# ఎస్సీల వర్గీకరణపై పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టాలి

**ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ**



**హసనపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 16:** ఎస్సీల వర్గీకరణ పై పార్టమెంట్లో బిల్లు ప్రవేశపెట్టాలని ఎం.ఎస్.పి ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగా అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా హసనపర్తి మండలం కేంద్రంలోని ఎం.ఎస్.సి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణపై పార్లమెంట్ బిల్లు ప్రవేశపెట్టాలని మంద కృష్ణ మాదిగా పిలుపుమేరకు ఈ నెల 17,18 తేదిలో ఎం.ఎస్.పి ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఎంపీక 19 నుండి 22తారీకు వరకు ప్రతి మడంలం ప్రతి నియోజక వర్గంలోని జిల్లా కేంద్రంలోని మహదీక్షలు 23న కలెక్టర్ ఆఫీస్ ముట్టడి 26న చలో డీల్లీ కార్యక్రమంలో పాల్గొనాలని పాలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. హన్మకొండ జిల్లా కో ఆర్డినేటర్ బంగారి సురేందర్ మాదిగ, హసన్పర్తి మండల ఇంచార్జి రాజారపు బిక్షపతి మాదిగ, రేణిగుంట్ల దుర్గా ప్రసాద్ మాదిగ, నమిన్ల సూరన్న మాదిగ, ఒక్క సాంబరాజు మాదిగ, కుక్కమూడి మొగిలి మాదిగ, మంద వీరస్వామి మాదిగ, మట్టెడ వెంకటేష్ మాదిగ, అన్నపూర్ణ రాజమౌలి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల నాయకులకు శక్షణ తరగతులు అవసరం

**రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి**



**మాముునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 16:** భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం యొక్క రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న సమక్షంలో కామారెడ్డి జిల్లా బాపూజీ సుతారీ సంఘం సేహపురి కాలనీలో ఈ నెల 19,20 వ ఏర్పాటు చేస్తున్న కార్మిక శిక్షణ తరగతులకు రాష్ట్రం లోని ప్రతి జిల్లాల నుండి ప్రతి కార్మిక నాయకులు హాజరు కావాలని బిఎన్ఆర్ కెఎస్ రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమార స్వామి పిలుపునిచ్చారు. ఈసందర్బంగా మాట్లాడుతూ ఒక వ్యవస్దలో నేర్చుకున్న పలు విషయాలు ఆ వ్యక్తి కి విలువలతో కూడిన నడవడిక తో పాటు ఆ వ్యవస్దలో బలమైన నాయకత్వం కల్గిన వ్యక్తిగా తయూరు చేస్తాయని గుర్తు చేసారు. శిక్షణ తరగతుల లో విశ్లేషనాత్మకమైన పలు విషయాలను తెలుసుకొని బిఎన్ఆర్కెఎస్ సంఘ బలోపేతం కోసం కార్మికుల మధ్య ఐక్యత బావం పెంపుదల కోసం కృషి చేయాల్సిందిగా కొరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పటిష్టమైన విద్యావిధానం అవసరం

**విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలి**

**గణిత పోటీల్లో మండల విద్యార్థుల ప్రతిభ**



**ఎల్కాతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 16:** మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్ధిని విద్యార్థులకు భారత గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతి సందర్బంగా మండల తెలంగాణ గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో మండల స్దాయి టాలెంట్ టెస్ట్ ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్దిని విద్యార్థులకు శుక్రవారం రోజున నిర్వహించినట్లు అధ్యక్షుడు జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీల్లో ఇంగ్లీషు విభాగంలో ఏ.లోకేశ్ ప్రథమం పి అఖిల ఎల్కతుర్తి తెలుగు మీడియంలో యం.డి శభనా కేషవాపూర్ ద్వితీయం బి. రాహుల్ సురారం తృతీయం జి. రాజేష్ సురారం మోడల్ స్కూల్ డి. హరీష్ ప్రథమం టిఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ద్వితీయం ఎల్ అంజలి తృతీయం ఆర్ దీపికా టిఎస్ ఆర్ డబ్ల్యూ ప్రతిభ కనబరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈసరి రవీందర్ మండల నోడల్ అధికారి యం. విజయలక్ష్మి మండల ఏస్ఎంసీల చెర్మెన్ నిమ్మల మనోహార్ ప్రధాన కార్యదర్శి వి. రామాంజనేయులు కోశాధికారి ఏ.రవి బాబు సీఆర్పీ లు పబ్బు రాజు కె. రమేష్ తదిలరులు పాల్గొన్నారు.

# కారు దొంగ అరెస్ట్



**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 16:** ములుగు రోడ్డులో పార్క్ చేసి ఉన్న కారును క్రేన్ తో దొంగలి ంచిన దొంగలను స్దానిక మట్టేవాడ పోలీసులు అదపులోకి తీసుకు న్నారు. ఈ అరెస్ట్ కు సంబంధిం చిన వివరాలు మట్టేవాడ ఇన్స్ పెక్టర్ సీ.హెచ్. రమేష్ వెల్లడిస్తూ కారు దొంగతనానికి సంబంధించిన సమాచారం మేరకు ములుగు రోడ్డు లో దొంగతనం చేసిన కారును స్క్రాప్ చేసి విక్రయించారు. సీసీ కెమెరా అధారంగా నిందితులను స్క్రాప్ చేసిన సొత్తును స్వాదీనం చేసుకున్నట్లుగా తెలిపారు. నిందితున్నిఅరెస్టు చేసి రియాండ్ పంపించినట్లు సందర్బంగా ఇన్స్ పెక్టర్ వివరించారు.




## బమ్మెర టూరిజం ప్రాజెక్టుపై కలెక్టర్ సమీక్ష..

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జిల్లా కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బమ్మెర ప్రాజెక్టులో భాగంగా టూరిజం హబ్‌గా మార్చేందుకు స్టేడియం, అక్షరాభ్యాసం, కాటేజెస్, అంతర్గత పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. బమ్మెర పోతన 18అడుగుల కాంస్య విగ్రహం పనుల గురించి వివిధ సంస్థల నుంచి వచ్చిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. విగ్రహం ఏర్పాటు గురించి తదితర అంశాలను వివరంగా ప్రతినిధులు ఆయనకు వివరించారు. విగ్రహం నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ వివిధ సంస్థల నుంచి త్వరలో టెండర్ బిడ్డింగ్ నిర్వహిస్తామని ఆయన వివరించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు నుంచి ప్రొఫెసర్ పాండురంగరావు, ఆర్ అండ్ బి ఎస్‌ఈ నాగేందర్‌రావు, టూరిజం అధికారి గోపాలరావు, ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్, ఆదిత్యకంపెనీ, రవీంద్ర కంపెనీ, కరుణాకర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 18న శ్రీరామచంద్రమూర్తి ప్రభువు విజయోత్సవ రథయాత్ర

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*
సమాజాన్ని ఆధ్యాత్మికంగా జాగృతిచేసి సన్మార్గం వైపు నడిపించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా శ్రీరామచంద్రమూర్తి ప్రభువు యొక్క విజయోత్సవ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి ఇస్కాన్ అధ్యక్షుడు శ్రీ మహాశృంగదాస్ ప్రభు తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని బాణాపురం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో మానవతా విలువలు భక్తిభావన్ని పెంపొందించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఈనెల 18వ తేదీన జనగామ పట్టణంలో రైల్వేస్టేషన్, పాతబీటుబజార్ నుంచి బస్టాండ్‌కు యాత్ర ప్రారంభం అవుతుందని, 45రోజుల పాటు 2500కిలోమీటర్ల మేర జరిగే ఈ పాదయాత్ర రథయాత్రలో భజనలు, కీర్తనలు చేస్తూ దైవ విశిష్టతను ప్రజలకు తెలియచేస్తామన్నారు. ఈ సమావేశంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధి రేవతిదేవి మాతాజీ, శ్రీవేంకటేశ్వరస్వామి అధ్యక్షులైన శ్రీకృష్ణమాచార్యులు పాల్గొన్నారు. ఈ రథయాత్ర కార్యక్రమంలో సమస్త జనులు, భక్తులు భగవంతునికి హారతులతో ఆహ్వానం పలుకుతూ భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.



## ఇందిర నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తాం

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు16 ప్రభాతవార్త :*
టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సింగపురం ఇందిరను స్టేషన్‌ఘన్‌పూర్ మండల ఉపాధ్యక్షులు కోరుకొప్పుల మహేందర్, మండల



ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య శాలువాతోసన్మానించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బడుగు, బలహీనవర్గాల వారికి మేలు జరిగిందన్నారు. అధినాయకత్వం సింగపురం ఇందిర టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రకటించడం హర్షణీయం అన్నారు. ఆమె నాయకత్వంలో నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తామన్నారు. రానున్న రోజులలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమని మహేందర్ తెలియచేశారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్, వాలీబాల్ పోటీలకు జనగామ జిల్లాజట్టు

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*
ఈనెల 17,18తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలకు జనగామ జిల్లా జట్టు ఎంపికైందని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో



నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు జనగామ జిల్లా జట్టు వెళ్లుతుందన్నారు. పట్టణంలోని ధర్మకంచ పాఠశాలలో జిల్లాస్థాయి క్రీడా పోటీలకు శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయి క్రీడలకు జట్టును పంపించడం జరుగుతుందని జనగామ జిల్లా జట్టు జిల్లా టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అంజనేయులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడాకారులను కోరారు. ఎంపికైన క్రీడాకారులు సీనియర్స్ విభాగం గణేష్, రమేష్, ధర్మేంద్ర, బి.శివాజీ బచ్చన్నపేట, సందేశ్ ధర్మకంచ, మల్లికార్జున్ ధర్మకంచ, జూనియర్ విభాగం నుంచి గణేష్ జడ్పీహెచ్‌ఎస్, జె.మధు, రామ్‌ప్రసాద్, అంకిత్, డి.సందేశ్ ఉన్నారని తెలిపారు.

## పీఎం కిసాన్ ఈకేవైసీపై అవగాహన

*లింగాలఘణపురం, డిసెంబరు16 ప్రభాతవార్త :*
లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో పీఎం కిసాన్ ఈకేవైసీని కంప్లీట్ చేయడానికి జిల్లా వ్యవసాయ అధికారి, వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపెన్ నిర్వహించడం జరుగుతుంది. ఈసందర్భంగా ఆధార్‌ను మొబైల్ లింగ్ చేయడానికి మీసేవా ఆపరేటర్‌ను గ్రామంలో శుక్రవారం ఒక్కరోజు ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి, వారి టీమ్‌తో కలిసి పీఎంకిసాన్ ఈకెవైసీ పెండింగ్ ఉన్న రైతుల ఇంటింటికి వెళ్లి వారికి అవగాహన కల్పించి ఈకెవైసీని చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారితోపాటు మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, ఏఈవో సౌజన్య, సర్పంచ్ పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్‌కు పరిశోధన గ్రంథం అందించిన సుధాకర్

*పాలకుర్తి డిసెంబరు16 ప్రభాతవార్త :*
పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన కేయూ జేఏసీ వైస్‌చైర్మన్, యువజన నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్ న్యూఢిల్లీలోని అధికారిక నివాసంలో తెలంగాణ సీఎం కేసీఆర్‌ను కలిసి కేసీఆర్ కిట్‌పై తాను చేసిన హెల్త్‌కేర్ ప్రోగ్రామ్స్ ఇన్ తెలంగాణ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు కేసీఆర్ కిట్స్ స్టడీ పీహెచ్‌డీ పరిశోధన గ్రంథాన్ని శుక్రవారం ఢిల్లీలోని సీఎం నివాసంలో అందచేశారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ పరిశోధనకు సంబంధించిన పలు అంశాలను అడిగి తెలుసుకున్నారని సుధాకర్ తెలిపారు.



తెలంగాణలోని తల్లిబిడ్డల సంక్షేమం గురించి రూపొందించినటువంటి కేసీఆర్ కిట్ పథకం విజయవంతమైన తరుణంలో తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా కేసీఆర్ కిట్‌పై పరిశోధన చేసినటువంటి డాక్టర్ మేడారపు సుధాకర్‌ను సీఎం కేసీఆర్ అభినందించారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన నాగపురి కిరణ్

*బచ్చన్నపేట, డిసెంబరు16 ప్రభాతవార్త :*
దేశ రాజధాని ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకోసం అనేక ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించి, అనంతరం తెలంగాణ సీఎంగా బాధ్యతలు తీసుకుని తెలంగాణ రైతాంగాన్ని ముఖ్యంగా రైతుబంధు, రైతుబీమా, కాళేశ్వరం



లాంటి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి తరతరాలుగా తెలంగాణ రైతాంగ ఎదుర్కొన్న సమస్యలను తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలోనే తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్ తెలంగాణ మోడల్‌గా దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తారని నాగపురి కిరణ్ ఆశాభావం వ్యక్తంచేశారు. రాబోయే రోజుల్లో బీఎస్‌ఆర్ పార్టీ దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వస్తుందని నాగపురి కిరణ్ ఆకాంక్షించారు.

## సంతోషి క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత దంతవైద్యశిబిరం

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు16 ప్రభాతవార్త :*
నిరుపేదలకు తమవంతు వైద్య సహకారం అందించాలనే తలంపుతో ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ కొలిపాక



శివకుమార్, ఆర్గనైజర్ క్రాంతికుమార్ తెలిపారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వెనుకాల గల సంతోషి క్లినిక్ హాస్పటల్‌లో ఉచిత దంతవైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్, క్రాంతికుమార్ మాట్లాడుతూ మానవ సేవే మాధవసేవ అన్నట్లుగా పేదలకు తమ ఆస్పత్రిలో అన్నిరకాల జబ్బులకు వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ జబ్బులకు సంబంధించిన ఉచిత వైద్యశిబిరాలు 15రోజులకోసారి నిర్వహిస్తామన్నారు. ఆయా విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే ఉచిత పరీక్షలు చేయించి వారికి సలహాలు, సూచనలు చేస్తామని తెలిపారు. కావున పేదవారు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దంతవైద్యులు డాక్టర్ రవీందర్, డాక్టర్ స్వరూప్, వార్డుసభ్యులు కొలిపాక వేణు, రాజేష్, రమేష్, పాల్గొన్నారు.




# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



పేదింటి ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ పథకంలో భాగంగా మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన అన్‌సాన్‌పల్లి 1, చిన్నతూండ్ల 1, పెద్దతూండ్ల 2, రుద్రారం 2, శాత్రాజ్‌పల్లి 1, తాడిచర్ల 8, వల్లెంకుంట 1, ఎడ్లపల్లి 4 మండల వ్యాప్తంగా 20మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను శుక్రవారం ఎంపిపి చింతపల్లి మల్హర్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ శ్రీనివాస్, ఏఎస్ఒ శివ కుమార్, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన చిన్నతూండ్ల యువకులు

మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన ఇరవై మంది యువకులు శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపి తర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రధానీ మోడీ చేస్తున్న అభివృద్ధి, సుపరిపాలన నచ్చి అనేక మంది విద్యార్థులు యువత బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువత మోడీ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలను, యువతను మోసం చేసిన కేసిఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. శక్తి కేంద్రం ఇంచార్జ్ నూకల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లెంకుంటలో గడ్డం వ్యామ్‌సుందర్ స్మారక వాలీబాల్ పోటీలు

మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన గడ్డం శ్యామ్ సుందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శ్యామ్ సుందర్ స్మారక వాలీబాల్ పోటీలను ఫ్రెండ్స్ యూత్ సభయుల ఆధ్వర్యంలో కాటారం, మల్హర్‌రావు మండలాల స్థాయిల వాలీబాల్ పోటీలను 25న వల్లెంకుంట గ్రామంలో నిర్వహించనున్నట్లు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఆహ్వానంగా మంథని మండలంలోని సోమన్‌పల్లి, నాగేపల్లి,. ఆరెంద జట్టు పాల్గొననున్నట్లు తెలిపారు. కాగా ఆసక్తి కలిగిన క్రీడాకారులు సెల్ నెంబర్ : 9948585468, 7569007309, 7093831356, 7995056014లను సంప్రదించి ఎంట్రీ ఫీజు రూ.500చెల్లించి తమ జట్టు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.5016, ద్వితీయ బహుమతిగా రూ.3016అందజేయనున్నట్లు తెలిపారు.

# విఆర్‌ఏల హామీల అమలు ఇంకెన్నాళ్లు

-జిల్లా జేపీసీ కన్వీనర్

ఏనుగు రాంబాబు

-నేటి నుండి విఆర్‌ఏల

విధుల బహిష్కరణ

మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



విఆర్ఏలరే మంత్రి కేటిఆర్, చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ ఇచ్చిన హామీల అమలు ఇంకెన్నాళ్లని విఆర్ఏల జిల్లా జాక్ కన్వీనర్ ఏనుగు రాజబాబు ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లాలో విఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న సంగెం నరేందర్ అదనపు విధుల నిర్వాహణ వల్ల ఇంటికి వెళుతూ ప్రమాదవశాత్తు మరణించగా ఇందుకు నిరసనగా శుక్రవారం మండలకేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలో విధులు బహిష్కరించి నిరసన తెలిపి నయాబ్ తాసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో విఆర్ఏలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే అసెంబ్లీ ముట్టడితో పాటు మెరుపు సమ్మె, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేయడానికి వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల ఛైర్మన్ నారా రామయ్య, జనరల్ సెక్రటరీ నార మధూకర్, ఛైర్మన్ నార రామచంద్రం, కీర్తన, మహర్షి, సతీష్, నక్క దేవేందర్, రవి, లక్ష్మీ, సారమ్మ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత వైపు అందరూ పయనించాలి

-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు

-అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం ఏర్పాటు

కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



అధ్యాత్మికత వైపు ప్రతి ఒక్క భక్తుడు పయనించాలని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్షా పరులకు అన్నదానం(భిక్ష)ను ఏర్పాటు చేశారు. అంతకముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరినట్లు ప్రకటించారు. అయ్యప్ప దీక్షల్లో భాగంగా ప్రతి ఏటా అన్నదానంను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆలయంలో 41రోజులు దాతలతో సామూహిక అన్నదానాఉ చేయడం చాలా మం,ఇ కార్యక్రమమని, దీనికి కృషి చేస్తున్న ఆలయ కమిటీకి ప్రతినిధులను అభినందించారు. అయ్యప్ప స్వామి కరుణ, కటాక్షాలు, ప్రజలందరిపై ఉండి, పాడి, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు.

# భూదాన దాతలను సన్మానించిన ఎమ్మెల్యే చల్లా

నడికూడ,ప్రభాతవార్త:

గ్రామాబివృద్దికి భూదానం చేసిన వారిని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సత్కరించారు.నడికూడ మండలం కౌకొండ గ్రామ వాస్తవ్యులు లేదెల్ల నిర్మాలా దేవి,వేణుగోపాల్‌రావు జ్ఞాపకార్థం వారి వారసులు వె ంకటేశ్వర్‌రావు,జీవన్‌ప్రకాశ్,నందకిషోర్ లు గ్రామాభివృద్ధి కోసం తమ వంతు కర్తవ్యంగా భావించి సర్వేనంబర్ 168 లోని భూమిని కౌకొండ గ్రామానికి 7 గుంటలు,సర్వాపూర్ గ్రామానికి 4 గుంటలు భూమిని దానం చేయడం జరిగింది.స్వగ్రామం అభివృద్ధికి తమ వంతుగా 11 గుంటల భూమిని దానం చేసిన వారిని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారిని అభినందిస్తూ సత్కరించారు.ఇదే విధంగా భవిష్యత్తులో కూడా గ్రామానికి మరిన్ని సేవలు చేయాలని ఎమ్మెల్యే వారిని కోరారు.

# ఆరోగ్యం సహకరించక విద్యార్థి ఆత్మహత్య

రేగొండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఆరోగ్యం సహకరించకపోవడం వల్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు సంఘటన రేగొండ మండలంలోని కనపర్తి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకున్నట్లు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం కనపర్తి గ్రామానికి చెందిన అలుగురి వర్ష(20) హన్మకొండలో ఇంటర్ చదువుతూ గత కొద్ది రోజులుగా ఆరోగ్యంగా సరిగ్గా లేకపోవడం వలన చదువు లేక తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# బాధిత కుటుంబానికి బిజెపి చేయూత

కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొండ జ్యోతి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక బిజెపి నాయకులు పరామర్శించి ఓదర్చారు. ఈమేరకు 50కిలోల బియ్యం బ్యాగులను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈపరామర్శలో బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, బిజెపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, కాటారం మండల ప్రధాన కార్యదర్శి గంట అంకన్న, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు జిల్లే శ్రీశైలం యాదవ్, ఉడుముల వెంకట్ రెడ్డి, కొండ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్

ధర్మాసాగర్ ప్రభాతవార్త డిసెంబర్16:

గణిత శాస్త్రవేత్త పితామహుడు రామానుజన్ జయంతి డిసెంబర్ 22 సందర్భంగా ప్రతి సంవత్సరం తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. శుక్రవారం మండలంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు టిఎంఎఫ్ మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఆంగ్లంలో నారాయగిరి జడ్పిహెచ్ఎస్ ఏలకుల విద్యార్థిని బి.కీర్తన, ప్రదమ బహుమతి, జడ్పిహెచ్ఎస్ మల్లక్‌పల్లి ఏలకుల విద్యార్థి ఎన్.పూర్ణచందర్, ద్వితీయ బహుమతి, జడ్పిహెచ్ఎస్ పానాయగిరి పాఠశాల విద్యార్థి డి.మైత్రి, తృతీయ బహుమతి విజేత లు గెలుచుకున్నారు. తెలుగు మాధ్యమంలో తాటికాయల జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి పి.సాయి ప్రసన్న, ప్రదమ బహుమతి, దేవునూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని బి.ప్రభిని ద్వితీయ బహుమతి, కెజిబివి ధర్మసాగర్ పాఠశాల విద్యార్థిని ఎన్.దివ్య, తృతీయ బహుమతి పొందినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ మండల ప్రదాన కార్యదర్శి బండా రమేశ్, కోశాధికారి శ్రీమతి కిరణ్మయి, ప్రత్యేక ఆహ్వానితులు స్థానిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఉమామహేశ్వర్‌రావు, ఎఫ్.ఎల్.ఎన్ మండల నోడల్ అధికారి రాందాన్, మన ఊరు మన బడి నోడల అదికారి టిఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యాం సందరాచార్యులు, ధర్మాసాగర్ మండల యుపిఎఫ్ ప్రదానో పాధ్యాయులు రాంచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాలల హక్కుల పరిరక్షణ అందరి భాద్యత

**భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

బాలల హక్కుల రక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలల తమ హక్కులను తెలుసుకొని వాటిని సక్రమంగా ఉపయోగించుకో వాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి హరిక్రిష్ణ అన్నారు. శుక్ర వారం జంగేడులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీదేవి అద్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆద్వర్యంలో విద్యార్థులకు బాలల సమస్యలు సంబందిత చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిక్రిష్ణ మాట్లాడుతూ బాలల హక్కుల రక్షణ కోసం జిల్లాలో బాలల పరిరక్షణ విభాగం పనిచేస్తు ందని, బాలలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నతంగా ఎదగాలని సూచించారు. బాలల పనిలో కాదు బడిలో ఉండాలని ఏమైనా సమస్యలు గుర్తిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా నేరుగా జిల్లా బాలల పరిరక్షణ విభాగంకు



తెలపాలని సూచించారు. బాలల సంరక్షణ అధికారి వెంకట స్వామి, అవుట్ రీచ్ సోషల్ వర్కర్ కుమార్,పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి: ఎమ్మెల్యే



**ఖానాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం చైతన్య మండలి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వ్యవసాయ పనిముట్లను, ఆధునిక యంత్రాలను అద్దె రూపంలోఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక యంత్రాలకు కొనుగోళ్ల ప్రభుత్వం సబ్సిడీ కూడా అందిస్తుందని అన్ని మండలాల్లో మహిళా సంఘాలు ఇలాంటి కార్యక్రమాన్ని ప్రారంభించేలా చూడాలని దీనికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. వ్యవసాయ రంగంలో అద్దె యంత్రాలతో పెట్టుబడులు తగ్గించుకోవచ్చని అన్నారు. మండల కేంద్రంలో బైలర్, రేటివేటర్, ట్రాలీతో పాటు ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సుధాకర్‌తో పాటు మహిళా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

గ్రామీణ స్థాయి నుండి క్రీడాకురులను ప్రోత్సహించి వారి ఎదుగుదలకు కృషి చేయడమే ముఖ్యమంత్రి కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి, రాంపూర్ జంట గ్రామాల్లో సర్పంచ్‌లు లావుడ్య తిరుపతి, చింతపట్ల సురేష్‌ల అధ్యక్షతన శుక్రవారం ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే పెద్ది ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సోలర్ స్టడీ ల్యాంప్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలను నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి, వ్యాయామం చేసుకునే విధంగా శారీరక పరిపుష్టి కోసం నిర్వహిస్తున్నటువంటి క్రీడా ప్రాంగణాలను గ్రామంలో ఉండే యువకులు, విద్యార్థులు సద్వినియోగ పర్చుకొని ఆయా క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు చదువుతో ఉజ్వల భవిష్యత్ అని దీని కోసం ప్రభుత్వం అందించే సోలర్ స్టడీ ల్యాంపులను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, స్థానిక ఎంపిటిసిలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది....**

మేడపల్లి గ్రామానికి చెందిన పార్టీ అధ్యక్షుడు నడిగొట్టు వెంకన్న ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స జరగడంతో వారికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడంతో పాటు ఇటీవల కొలిపాక సాంబయ్య మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మరో వ్యక్తి సట్ల నాగరాజు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని సైతం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట స్థానిక నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనార్థమే పరిశోధనలు



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :**

ప్రజా ప్రయోజనార్థమే పరిశోధనలు అని ప్రఖ్యాత ఫార్మసీ శాస్త్రవేత్త, టెక్సాస్ యూనివర్శిటీ ఆచార్యులు, కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి ఆచార్య సాంబారెడ్డి అన్నారు. 2022సంవత్సరానికి గాను అమెరికన్ ప్రభుత్వంచే లైఫ్‌టైం అవార్డు పొందిన నేపథ్యంలో విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ గాదె సమ్మయ్య అధ్యక్షతన ఫార్మసీ, బీఫార్మసీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన విస్తృత ఉపన్యాస కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పరిశోధనకు, ప్రగతికి, విజ్ఞానానికి, వికాసానికి ఏవి అడ్డంకులు కావని, గ్రామీణ తెలుగు మాధ్యమం, ఆర్థిక పరిస్థితులు ప్రతిబంధకాలు కావని, నేర్చుకోవాలనే తపన, కొత్తదన ముందుకు తీసుకుని వెళ్లుతుందని, తాను కనుగొన్న మందులు డిప్రెషన్‌పై, మూర్ఛ రోగంపై ప్రభావ వంతంగా పనిచేస్తాయని, ప్రభుత్వ సహకారంతో చదువుకున్న తాను సమాజానికి తిరిగి ఇవ్వడానికి సిద్దంగా ఉన్నానని, విద్యార్థులుకూడా ఆవిధంగా ఆలోచించాలని, ప్రపంచస్థాయి రెండుశాతం అత్యంత ప్రతిభావంత శాస్త్రవేత్తల జాబితాలో ఉండటానికి తాను చదువుకున్న పాఠశాల, కళాశాల, యూనివర్శిటీ ప్రభావం చాలా ఉందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పత్రాలు వేదికలలో ప్రచురణలు తీసుకని రావడంలో తాను చదువుకున్న విశ్వవిద్యాలయం అందించిన బోధన చాలా ఉపయోగపడిందన్నారు. ఈసందర్భంగా ఆచార్య సాంబారెడ్డి శుక్రవారం వీసీ ఆచార్య టి.రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూర్వ విద్యార్థిగా విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకరించాలని, విశ్వవిద్యాలయ కీర్తిప్రతిష్టలను పెంపొందింప చేయాలని అన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే కార్యశాల లేదా సెమినార్ నిర్వహించాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. అనంతరం ఆచార్య సాంబారెడ్డిని వీసీ శాలువా, బోకే, జ్ఞాపికతో అభినందించారు. కార్యక్రమంలో డీన్ ఆచార్య వై.నరసింహారెడ్డి, పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు డాక్టర్ స్వరూపరాణి, ఒప్పంద అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్‌గా పావని

**భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల ఔషద నియంత్రణ శాఖ డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్‌గా పి పావని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఔషద నియంత్రణ శాఖ కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు. గత ఆరు సంవత్సరాలుగా రెండు జిల్లాల డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించిన రవికిరణ్‌రెడ్డి ఇటివల జోనల్ విధానంలో చేపట్టిన బదిలీల్లో సంగారెడ్డికి బదిలీ అయ్యారు. నూతన డీఈగా బాధ్యతలు స్వీకరించిన పావని మాట్లాడుతూ మందుల దుకాణం యజమానులు ఔషద నియంత్రణ శాఖ నియమ నిభందనల ప్రకారం జరపాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగ భాద్యతలు చేపట్టిన పావనిని రెండు జిల్లాల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు వంగర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి రామక్రిష్ణ, కోశాధికారి బి రమేష్, గౌరవ అద్యక్షుడు తౌటం ప్రభాకర్, ఉపాద్యక్షుడు కూచన కిషన్‌ప్రసాద్, గణేష్, చంద్రమౌళి, రాములు, సదానందం, సంతోష్, వెంకన్న పాల్గొన్నారు.

## ఇండియా మత్తైర్స్ ఫౌండేషన్, కాలేజియేట్ ఎడ్యుకేషన్‌తో కేయూ అవగాహన ఒప్పందం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :**



అవగాహన ఒప్పందాలలో కాకతీయ యూనివర్శిటి మరొక ముందడుగు వేసింది. అందులో భాగంగా శుక్రవారం కాకతీయ యూనివర్శిటీ నేడు వీసీ ఆచార్య టి.రమేష్, కాలేజీయేటన ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిట్టల్ సమక్షంలో ఇండియా మత్తైర్స్ ఫౌండేషన్, కమిషనర్‌కాలేజీయేట్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా కాకతీయ యూనివర్శిటీతో అవగాహన ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులపై చదువులకు, అడ్వాన్సు పరిశోధన కార్యక్రమంలో ఇండియా మట్టర్స్ ఫౌండేషన్ ద్వారా వివిధ విదేశీ యూనివర్శిటీలలో ప్రవేశాలు పొందడానికి కావాల్సిన వీసా ఏర్పాట్లు ఉచితంగా అందిస్తారు. దీంతోపాటు ఏఏ కోర్సుల్లో అందుబాటులో ఉన్నాయి. వాటి ఫీజు వివరాలు, వసతికి సంబంధించిన సేవలను అందిస్తాయి. ఈ అవగాహన ఒప్పందం ద్వారా పై చదువులు, పరిశోధనలకు వెళ్ల విద్యార్థులకు మరింత సహాయకారిగా ఉంటుందని వీసీ ఆచార్య టి.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం తరుపున రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ఇండియా మత్తైర్స్ ఫౌండేషనన ప్రతినిధి ఎస్.విజయకుమార్ నాయర్, డాక్టర్ సౌందర్య జోసెఫ్ పాల్గొన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో నిర్మాణంలో కె హబ్ పనులను నవీన్ మిట్టల్ పరిశీలించారు. పనుల పురోగతిని తెలుసుకున్నారు. మరింత తొందరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు.

## అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన స్థానిక కార్పోరేటర్

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ లోని శాంతినగర్ కాలనీలో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి. ఈసందర్భంగా కాలనీ పెద్దలు, స్థానికులు మాట్లాడుతూ ఏండ్ల నాటికల ప్రస్తుతం నెరవేరుతుందని స్థానిక కార్పోరే టర్‌చొరవతో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, కాంట్రాక్టర్ సుధాకర్, డివిజన్ నాయకులు శాంతి నగర్ పెద్దలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ సిబ్బంది వేతనాలు పెంచాలి

**- భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టీయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ నివేదిక ప్రకారం 30 శాతం వేతనాలను పెంచాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టీయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డివిజనల్ పంచాయితీ అధికారి కార్యాలయంలో ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో ఎంపీవో హరిప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాలో కొన్ని గ్రామాలలో 7 నెలల నుండి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుడికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా మల్టీపర్పస్ పని విధానం పేరుతో అన్ని రకాల పనులు చేయాలని కార్మికులను వేధించడం తగదన్నారు. రాష్ట్రప్రభుత్వం గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యల పరిష్కరించకపోతే జేఏసీగా ఏర్పడి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి రవి, జిల్లా సహాయ కార్యదర్శి కె. భాస్కర్ రెడ్డి, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు చదల ప్రశాంత్, పాల్గొన్నారు.



## వైరస్ వలన నష్టపోయిన మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**- ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

వైరస్ వలన నష్టపోయిన మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఏఐకెఎంఎస్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో తీవ్రంగా వైరస్ సోకిన మిర్చి తోటల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వెన్నం అప్పిరెడ్డికి (వేణు) చెందిన 2 ఎకరాల మిర్చి తోట గంగరబోయిన రామ్మూర్తి కౌలుకు తీసుకొని మిర్చి తోట వేయగా తోట మొత్తం నల్లపురుగు, గండు పురుగు లాంటి వైరస్ సోకి తోట మొత్తం ఎండిపోవడం జరిగి పంట నష్టపోవడం జరిగిందని రైతులు ఆవేదన చెందారు. పంట నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 60 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండలాధ్యక్షులు సందు వెంకన్న, మండల కోశాధికారి కసనబోయిన ఐలయ్య, మండల నాయకులు జంగిలి సోమనర్సన్న, బిజ్జ సమ్మయ్య, సిద్దబోయిన వెంకన్న, పాల్గొన్నారు.




## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

ఈ నెల 21 నుండి 23 వరకు సిద్దిపేటలో జరగనున్న సిఐటియు రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ నెల 19న మండల కేంద్రాలలో సిఐటియు జెండా ఆవిష్కరణ చేయాలని ఒక ప్రకటన విడుదలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉధృత పోరాటాలు నిర్వహిస్తూ జెండా ఆవిష్కరణలు చేయాలని కార్మికులను కోరారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుతో పాటు అన్ని రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సభలో చర్చించి తగిన కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్ర మహాసభల ముగింపు సందర్భంగా ఈ నెల 23న బహిరంగ సభ జరుగుతుందని, ఆ సభకు కార్మికులు జయప్రదం చేయాలన్నారు.

## సివిల్ సప్లై హమాలీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

సివిల్ సప్లై హమాలీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా



కార్యదర్శి బి. విజయ సారధి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయంలో 3వ రోజు సమ్మెను ప్రారంభించి అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ రేట్లు ఎగుమతి, దిగుమతిలను విడుదల చేయాలని, అదేవిధంగా హమాలీ కార్మికులు ఒకవేళ చనిపోతే 5 లక్షల ఎక్స్‌గ్రేషియా, కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి జకరయ్య, లక్ష్మీనారాయణ, యాకూబ్, నర్సయ్య, జాన్, ప్రభాకర్, రవి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలి..: ఎస్ఐ

*జఫర్‌గఢ్, డిసెంబరు16 ప్రభాతవార్త :*



ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి చదువులో రాణించాలని, భావితరాలకు ఆదర్శంగా నిలువాలని జఫర్‌గఢ్ ఎస్ఐ మాధవ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జఫర్‌గఢ్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్ఆర్ఐలు పున్న సురేష్, వినయ్ కుమార్‌రెడ్డి ఆధ్వరనయంలో లక్షరూపాయల విలువైన ప్రింటర్ సామాన్యశాస్త్రంకు సంబం ధించిన పరికరాలు, టేబుల్స్, క్రీడాసామాగ్రి గిని పాఠశాల ప్రధానోపాధ్యాయు లు గణేష్‌రెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ మాధవ్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ఎన్నారైలు చేసునతన్న సేవ అభినందనీయం అన్నారు. ప్రతీ విద్యా ర్థి పాఠశాలలో ఉండే వస్తువులను తమదిగా భావించి ఉన్నత భావాలతో పాఠశాలలో మెలగాలని సూచించారు. ప్రతీ విద్యార్థి మరొక విద్యార్థికి ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, ఎస్ఎంసీ ఛైర్మన్ పుష్పరాన్ని తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు ఆపివేయాలి

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

గిరిజన చట్టాలకు విరుద్ధంగా గూడూరులో చేస్తున్న అక్రమ లేఔట్లు, భవన నిర్మాణాలను నిలిపివేసే దిశగా చర్యలు తీసుకోవాలని మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన బానోతు చందు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం గూడూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ శశాంకను కలిసిన చందు వినతిపత్రం అందజేసారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా, లేఅవుట్ నిబంధనలు పాటించకుండా వ్యవసాయ భూములను కొని ఇళ్ల ప్లాట్లు చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని సర్వే నంబర్లలో ఉన్న అసైన్డ్ స్థలాల్లో కూడా గృహ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ భూములపై ఇప్పటికే ఎల్‌టీఆర్ కేసులు నడుస్తున్నప్పటికీ వాటిని బేఖాతరు చేసి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని, అయినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని చందు తన వినతిపత్రంలో ఆరోపించాడు.

## గణితంపట్ల ఆసక్తి పెంచుకోవాలి

*పాలకుర్తి, డిసెంబరు16 ప్రభాతవార్త :*

గణితం పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు గణితంపట్ల ఆసక్తి పెరుగుతుందని మహాత్మా హెల్పింగ్ హ్యాండన్స్ వ్యవస్థాపకకులు గంటా



రవీందర్ అన్నారు. ఈనెల 22న జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాలకుర్తి ఉన్నత పాఠశాలలో మండలస్థాయి గణిత ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ గణిత పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు భయం పోతుందన్నారు. ఈ పోటీలో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 39మంది విద్యార్థులు పాల్గొనగా తెలుగుమీడియం నుంచి కరుణాకర్, సుమనశ్రీ, సుమతి, ఇంగ్లీష్ మీడియం నుంచి శివాణి,ఆకాంక్ష, యశ్వంత్ విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.శోభారాణి, మండల గణితఫోరం అధ్యక్షుడు ఓరుగంటి రమేష్, నోడల్ అధికారి యాకయ్య, ఉపాధ్యాయ బృందం నిర్మల, వెంకటయ్య, దయాకర్, సురేందర్‌రెడ్డి, అమరేందర్ పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యంపై కేసునమోదు

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు16 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన కడమంచి రాజేష్ అనే యువకుడు ఈనెల 14న ఉదయం ఎవరికి చెప్పకుండా తన ద్విచక్రవాహనంపై ఎక్కడికో వెళ్లిపోయాడని, రాజేష్ ఫోన్ స్విచాఫ్ రావడంతో అతని తండ్రి కడమంచి దాసు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. తండ్రి చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అల్లెరాఘవేందర్ తెలిపారు.

## అక్రమ వ్యాపారాలకు పాల్లడవద్దు

**- తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్**

*మరిపెడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

వ్యాపారులు, ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలో తానంచెర్ల శివారు మూలమర్రితండ సమీపాన ఉన్న పాలేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణాను నియంత్రించేందుకు పొక్లైన్ సహాయంతో ట్రంచ్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేని వ్యాపారాలు, ఇసుక, రేషన్ బియ్యం, గంజాయి, నల్లబెల్లం లాంటి వ్యాపారాలు చేసి జైలుపాలు కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నంద, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

**పాలకుర్తి, డిసెంబరు16 ప్రభాతవార్త :**

పాలకుర్తి నుంచి స్టేషన్‌ఘన్‌పూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలోని రాఘవాపురం బస్టాండ్ వద్ద చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం



ఎంపీపీ నల్లనాగిరెడ్డి, ఆర్ అండ్ బి డీఈ జీవన్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాఘవాపురం బస్టాండ్‌ను సర్కిల్‌గా విస్తరించేందుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. మంత్రి దయాకర్‌రావు సహకారంతో విస్తరణ పనులకు నిధులు మంజూరయ్యాయని, రెండుమూడు రోజుల్లో ఈ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చుక్కా లింగయ్య, ఇన్‌చార్జి సర్పంచ్ శ్రీనివాస్, కుమారస్వామి, సుందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి గణిత టాలెంట్ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులు

**జఫర్‌గడ్, డిసెంబరు16 ప్రభాతవార్త :**

తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న మండలస్థాయి గణిత టాలెంట్ పరీక్షలో



ఇంగ్లీష్‌మీడియం నుంచి ఎం.సాత్విక(కూనూరు), బి.హరిత(కూనూరు), బి.చరణ్‌తేజ(కూనూరు), విద్యార్థులు తెలుగు మీడియం నుంచి కె.కళ్యాణ (తమ్మడపల్లి), జి.చరణ్(హిమ్మత్‌నగర్), కె.వినయ్(జఫర్‌గడ్), ఎ.అరుణ (హిమ్మత్‌నగర్) ఎంపికైనట్లు జఫర్‌గడ్ మండల అధ్యక్షుడు పెనుమాటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గణేష్‌రెడ్డి తెలియచేశారు. ఎంపికైన విద్యార్థులు సోమవారం జరిగే జిల్లాస్థాయి గణిత టాలెంట్ పరీక్షలో పాల్గొంటారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, మోడల్, కేజీబీవీ విద్యార్థులకు స్థానిక ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి పర్వేజ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాని, గణిత ఉపాధ్యాయులు కృష్ణమోహన్, నవీన్‌రెడ్డి, సీతారామయ్య, వెంకటేశ్వర్లు, సుస్మిత, రాజేంద్రప్రసాద్, మమత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు16 ప్రభాతవార్త :**

ఢిల్లీ గడ్డపై బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా శుక్రవారం సీఎం కేసీఆర్‌ను జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అదేవిధంగా దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న తరుణంలో దేశ ప్రజలకు సేవచేయాలనే తలంపుతో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌పార్టీగా నామకరణం చేసి పార్టీ జాతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన సీఎంకు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ట్రాన్స్ జెండర్‌ను పెళ్ళి చేసుకున్న యువకుడు

### -- మూడుముళ్ళ బంధంతో ఒక్కటైన జంట

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణానికి చెందిన ట్రాన్స్ జెండర్ దివ్య జగిత్యాలకు చెందిన యువకుడు హర్షద్ శుక్రవారం జమ్మికుంట పట్టణంలో మూడు ముళ్ళ బంధంతో ఒక్కటయ్యాయి. చూపులు కలిసాయి, మనసులు కలిశాయి. వారు కలిసి జీవనం సాగించాలనుకున్నారు. మూడుముళ్ళ బంధంతో ఏడడుగులు నడిచి నూతన జీవితంలోకి అడుగుపెట్టారు. ఇదేదో సాధారణ వ్యక్తులకు చెందిన వివాహమైతే అంత ప్రత్యేకత ఉండేది కాదు. ట్రాన్స్ జెండర్ ను వివాహం చేసుకున్న ఆ వ్యక్తి ఆమెకు బాసడగా నిలుస్తున్నాడని అనుకోవడం లేదు, కొత్త జీవితంలో కొంగొత్త ఆశలతో తన జీవిత భాగస్వామి అయిన ఆమె దిశా నిర్దేశించి చేసిన విధంగా ముందుకు సాగుతానని ప్రకటించాడు. వీణవంకకు చెందిన దివ్య కొంతకాలంగా జమ్మికుంట పట్టణంలో జీవనం కొనసాగిస్తుంది. గతంలో జగిత్యాలలో నివాసం ఉన్నప్పుడు ట్రాన్స్ జెండర్‌గా మారిపోగా అక్కడే పరిచయం అయిన హర్షధ్ తనను పెళ్ళి చేసుకుంటానని రెండు మూడు సార్లు ప్రపోజ్ చేశారు. అయితే మొదట్లో ఆమె నిరాకరించింది. ఎలాగైనా దివ్యను ఒప్పించేందుకు గురువారం జమ్మికుంటకు వచ్చిన హర్షద్ హర్షిత్‌గామారి ఆమెను ఒప్పించి ఆమె మెడలో మూడు మూళ్ళు వేశాడు. దివ్య సర్జరీ కూడా చేయించుకున్న తర్వాతే హర్షిత్ ప్రపోజల్ కు ఒకే చెప్పేసింది. కారు డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్న హర్షిత్ ఇక ముందు ద్యివ చెప్పినట్లుగా నడుచుకుంటానంటూ కొత్త జీవితాన్ని ప్రారం భిస్తున్నానన్నాడు. వివాహ బంధంతో ఒక్కటైనా తాము ఆదర్శవంతమైన జీవితం గడుపుతామని దివ్య పేర్కొంది. శుక్రవారం జమ్మికుంటలో ఒక్కటైన నూతన జంట ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## నిరుపేదలకు భరోసా సిఎం రిలీఫ్ ఫండ్ పథకం

### -- మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

సిఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేద ప్రజలకు భరోసాగా నిలుస్తుందని 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్



పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన సయ్యద్ అఫ్జల్ పాషాకి మంత్రి హరీష్ రావు, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సహకారంతో సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 22,500 చెక్కును కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అభివృద్ధి కోసం సిఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత పల్కపాటి మొండయ్య సంస్మరణ సభ

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత పల్కపాటి మొండయ్య సంస్మరణ సభను వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అవయవ, శరీర, నేత్ర దానలపై కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి, డాక్టర్ భీష్మాచారి అవగాహన కల్పించారు. ముఖ్య అతిధిగా యోగా గురూజీ సంపత్ పాల్గొని కుటుంబ సభ్యులు రామన్న, శంకరయ్య, రాజేశం, రమేష్, మోహన్‌లకు జ్ఞాపిక అందజేసి వారికి అభినందనలు తెలిపారు.

# తొర్రూరు వార్త

## భారత రాజ్యాంగ ప్రచారోద్యమం

**బచ్చన్నపేట, డిసెంబరు16 ప్రభాతవార్త :**

డీబీఎఫ్(దళిత బహుజన ఫ్రంట్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ భారత



రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు నెలల పాటు భారత రాజ్యాంగ ప్రచారోద్యమం చేస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం బచ్చన్నపేటలోరాజ్యాంగ ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ 73వ భారత రాజ్యాంగ దినోత్సవంనుంచి జనవరి 26గణతంత్ర దినోత్సవం వరకు డీబీఎఫ్ చేపట్టిన భారత రాజ్యాంగ ప్రచారోద్యమం నిర్వహిస్తున్నామన్నారు. కులమత ద్వేషాన్ని వ్యతిరేకిస్తూ భారత రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో ప్రతీ ఒక్కరూ మమేకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు రాపెల్లి వెంకటేశ్వర్లు, తాడెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త ఎడెల్లి యాకయ్య మృతిపట్ల పరామర్శ

**దేవరుప్పుల, డిసెంబరు16 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎడెల్లి యాకయ్య(భద్రాచలం) శుక్రవారం తెల్లవారుజామున మరణించాడు. ఈసందర్భంగా ఆయన భౌతికకాయాన్ని మండల జడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్‌రాంరెడ్డి, బస్వ సావిత్రి మల్లేశంలు సందర్శించి నివాళులర్పించారు.



అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యాకయ్యకుటుంబ సభ్యులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, ఏఎంసీ వైస్‌చైర్మన్ అనంతోజు క్రిష్ణమూర్తి, డైరెక్టర్ కుతాటి నర్సింహులు, నరగామసర్పంచ్ బజ్జూరి అశోక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన దేవరాజు, గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలకు తన వంతు సేవ

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తలమడుగు మండలంలోని ఖోడద్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకున్న ఏ ప్రమోద్ శుక్రవారం పాఠశాలకు 15వేల రూపాయల విలువగల బీరువాను పాఠశాలకు అందజేసి ఉదారత చాటుకున్నారు. చిన్నప్పుడు ఇదే పాఠశాలలో చదువుకొని ఇప్పుడు మన్నూర్ గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయునిగా బోధిస్తున్నారని, చదువుకున్న పాఠశాలను కనిపెంచిన అమ్మానాన్నను ఎప్పటికీ మర్చిపోవద్దని ప్రమోద్ అన్నారు. అనంతరం ప్రమోద్‌ను స్థానిక సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ముగిసిన విక్రం ప్రస్థానం

## శోకసంద్రంలో పార్టీ శ్రేణులు

## గూడూరులో మృతదేహంతో ర్యాలీ

## విప్లవజోహార్లు అర్పించిన నేతలు

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

ఎర్రజెండా నీడన మూడు దశాబ్దాల పాటు తన ప్రస్థానాన్ని కొనసాగించిన సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు ఏరియా మాజీ అజ్ఞాత దళ కమాండర్, ప్రస్తుత అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పెనుక వెంకన్న అలియాస్ విక్రం పోరు బాట శకం ముగిసింది. తన పంట చేను వద్ద పాము కాటుకు గురై అమరుడైన వెంకన ్నకు పార్టీ శ్రేణులు విప్లవజోహార్లు పలికారు. ఆయన అకాల మృతిని జీర్ణించుకోలేని స్థితిలో బోరున విలపించారు. నిన్నటి వరకు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని వచ్చిన వెంకన్నను పాము కాటు రూపంలో మృత్యు వ్యు బలికొన్న తీరు వారిని దిగ్రా ్రంతికి గురి చేసింది. పిన్న వయసు నుండే విప్లవ పంథాలో పయనించిన వెంకన్న 32 సంవత్సరాల పాటు న్యూడెమోక్రసీ పార్టీలో వివిధ హోదాల్లో తన ప్రస్థానాన్ని కొనసాగించాడు. పార్టీ లీగల్ కార్యకర్తగా పని చేస్తూనే 1990లో అజ్ఞాతంలోకి వెళ్లిన వెంకన్న అప్పటి చంద్రన్న దళంలో దళసభ్యుడిగా కొనసాగాడు. మూడేళ్ల పాటు అజ్ఞాతంలోనే గడిపిన వెంకన్న ఆ తర్వాత మళ్లీ బయటకు వచ్చి లీగల్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ 2001లో అప్పరాజుపల్లి ఎంపిటిసి సభ్యుడిగా కొనసాగాడు. తన పదవీ కాలం ముగిసిన తర్వాత పార్టీలో కొనసాగుతూనే 2013లో తిరిగి అజ్ఞాతంలోకి వెళ్లిన వెంకన్న విక్రం పేరుతో గూడూరు ఏరియా దళ కమాండర్‌గా ప్రస్థానం ప్రారంభించాడు. కొత్తగూడ, గంగారం ప్రాంతాలలో కూడా ఆయన పని చేసినట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. ఐదేళ్లపాటు దళకమాండర్‌గా కొనసాగిన వెంకన్న అలియాస్ విక్రం పోలీసు నిర్బంధం నేపథ్యంలో రెండు మార్లు అరెస ్టయి జైలుకు వెళ్లాడు. ఒకమారు అనారోగ్యంతో మచ్చర్లలో చికిత్స పొందుతున్న సందర్భంలో వెంకన్నను పోలీసులు అరెస్టు చేయగా, ఆ తర్వాత అప్పరాజుపల్లిలో అరెస్టయ్యాడు. ఆ తర్వాత మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లకుండా ఉన్న వెంకన్న పార్టీ అనుబంధ ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కమిటీ, రీజినల్ కమిటీ సభ్యుడిగా, ఎన్డీ (సిసి) జిల్లా కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో ఈనెల 15న తొర్రూరులో జరిగిన ఎఐకెఎంఎస్ మహాసభలకు అతిథిగాహాజరైన వెంకన్న ఆ రాత్రి అక్కడే ఉండి శు క్రవారం ఉదయమే జగన్నాయకులగూడెం చేరుకున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఆ తర్వాత పొలం వద్దకు వెళ్లిన వెంకన్న అక్కడ పాముకాటుకు గురై అసువులు బాసాడు. వెంకన్న మృతి వార్త తెలుసుకున్న ప్రజాపంథా, ఎన్డీ, ఎఐకెఎంఎస్ నాయకులు, కార్యకర్తలు గూడూరుకు చేరుకున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి జోహార్లు అర్పించారు. వెంకన్నకు జోహార్లు అర్పించిన వారిలో ఎన్డీ, ప్రజాపంథా, ఎఐకెఎంఎస్ రాష్ట్ర, జిల్లా నేతలు గోవన్న, చిన్నచంద్రన్న, గౌని అయిలయ్య, అబ్బ రాజన్న, కోడి సోమన్న, కొత్తపెల్లి రవి, మండల వెంకన్న, దీశెట్టి రాంచంద్రయ్య, బండారు అయిలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, శక్రు, అలకుంట సోమన్న, పుల్లన్న, జగత్‌రెడ్డి, రణధీర్, ఉపేందర్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.




# అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలలో పని చేస్తున్న టీచర్లకు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు జె.మంగమ్మ ఆధ్వర్యంలో పలువురు అంగన్వాడీ టీచర్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ్సతో పాటు నెలనెల పెన్షన్లు ఇచ్చేలా కూడా చూడాలని కోరారు. తమ విజ్ఞప్తిని అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను అభ్యర్థించారు. తెలంగాణ రా ష్ట్ర ఏర్పాటు తర్వాత అంగన్‌వాడీ వర్కర్లు అనే పేరు తొలిగించి టీచర్ పేరుతో హోదా కల్పించారని, పిలిచి భోజనం పెట్టి వేతనాలు కూడా పెంచారని, ఇందుకు తామంతా కృతజ్ఞులుగా ఉంటామని అన్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జాబ్‌చార్టు ప్రకారం ప్రిప్రైమరీ టీచర్లుగా పని చేస్తూ ప్రభుత్వం జారీ చేస్తున్న మార్గదర్శకాలను అనుసరించి తమ సేవలను అందిస్తున్నామని, ఇప్పటి వరకు పదవీ విరమణ తర్వాత తమ కుటుంబాలకు ఎలాంటి ప్రయోజనం కలగని పరిస్థితి ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని పదవీ విరమణ చెందిన టీచర్‌కు రూ.5 లక్షలు, హెల్పర్‌కు రూ. 3 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ అందేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా పదవీ విరమణ తర్వాత టీచర్‌కు రూ.5వేలు, హెల్పర్‌కు రూ.3వేల చొప్పున ప్రతి నెల పెన్షన్ సౌకర్యం కూడా కలి ్పంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రిటైర్మెంట్ సౌకర్యం కల్పించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణ, అరుణ, ఈశ్వరమ్మ, సువర్ణ, ఉమ, సరస్వతి, ఊర్మిళ పాల్గొన్నారు.



**అంగడికి స్థలం కేటాయించాలి....**

గూడూరులో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న వారంత సంత కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞ ప్తి చేసారు. గూడూరు సిహెచ్‌సిని కలెక్టర్ సందర్శించిన సందర్భంగా ఆయనను కలిసిన సర్పంచ్ వినతిపత్రాలు అందజేసారు. ప్రస్తుతం సంత నిర్వహిస్తున్న స్థలం సరిపోను లేనందున ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అదే విధంగా గూడూరు నుండి లైన్‌తండా, తోట దస్రుతండా. బ్రాహ్మణపల్లి గ్రామాలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం కలి ్పంచాలని, ఇందు కొరకు ఏ నిధుల నుండైనా తారు రోడ్లు మంజూరు చేయాలని సర్పంచ్ రమేష్‌నాయక్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. కాగా తమ వినతులకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, అంగడికి స్థల సేకరణ కొరకు చర్యలు చేపట్టాలని స్థానిక తహసిల్దార్, ఎంపిడిఓలను ఆదేశించారని సర్పంచ్ తెలిపారు.

# యోగా షెడ్డు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశం

## వార్త కథనానికి స్పందన

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

నిర్మాణం పూర్తయి నిరుపయోగంగా ఉంటున్న యోగా షెడ్డును ప్రారంభించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయుష్ అధికారులను జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గూడూరు సిహెచ్‌సి ప్రాంగణంలో నిర్వహిస్తున్న హోమియో డిస్పెన్సరీ పక్కనే రూ.6 లక్షలతో నిర్మించిన యోగా షెడ్డు (ఆరోగ్య స్వస్థత కేంద్రం)ను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిడిఓ విజయలక్ష్మి, వైద్యాధికారి రజితకు పలు సూచనలు చేసారు. షెడ్డు చుట్టూ మొక్కలు నాటించి షెడ్డు ప్రారంభించి ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు. యోగా షెడ్డు నిరుపయోగంగా ఉంటున్న పరిస్థితిపై 'నిరి ్మంచారు...వదిలేసారు' అనే శీర్షికన 'వార్త' గత నెల 8న ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై అప్పట్లోనే స్పందించిన జిల్లా ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.నిరంజని షెడ్డు నిర్మాణం పూర్తి కావడానికి చిన్నచిన్న పనులు చేయాల్సి ఉందని, వాటిని పూర్తి చేయించి తమ శాఖ ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని ప్రారంభిస్తామని తెలిపారు. ఆ తర్వాత శుక్రవారం జిల్లా కలెక్టరే నేరుగా షెడ్డును సందర్శించి పరిశీలించారు. జిల్లాలో 10 యోగా షెడ్లు మంజూరు కాగా అందులో 8 షెడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మరో రెండు నిర్మాణ ప్రగతిలో ఉన్నాయని తెలిపారు.






# పాముకాటుతో... ఎన్డీ మాజీ దళకమాండర్ మృతి

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



పాము కాటుకు గురై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు ఏరియా మాజీ దళ కమాండర్ పెనుక వెంకన్న అలియాస్ విక్రం (45) మృతి చెందాడు. మండలంలోని తన స్వగ్రామమైన జగన్నాయకులగూడెంలో శుక్రవారం ఉదయం ఈ సంఘటన జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తన నివాసం నుండి వెంకన్న శు క్రవారం ఉదయం కోతకొచ్చిన తమ వరి పొలం చూసేందుకు వెళ్లాడు. అక్కడ గుర్తు తెలియని పాము కాటుకు గురైన వెంకన్న వెంటనే అస్వస్థతకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన వెంకన్నను గూడూరు సిహెచ్‌సికి తరలించగా అప్పటికే వెంకన్న మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. న్యూడెమోక్రసీ లీగల్ కార్యకర్తగా, దళ సభ్యుడిగా, దళ కమాండర్‌గా, ఎంపిటిసి సభ్యుడిగా పని చేసిన వెంకన్న అకాల మృతితో జగన్నాయకులగూడెంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. వెంకన్న తమ్ముడు రాంచందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప ్పగించినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. వెంకన్నకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# గణిత పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి ఆన్‌లైన్ గణిత పోటీల్లో గూడూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి నిర్వాహకుల మన్ననలు పొందారు. మండలస్థాయిలో మొత్తం 11 ఉన్నత పాఠశాలల నుండి తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా గూడూరు ఉన్నత పాఠశాలకు చెందిన రాజ్‌ప్రకాష్, నితిన్‌లు ఈ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం పొడెం కాంతారావు తెలిపారు. అదే విధంగా సీతానాగారం ఆశ్రమోన్నతపాఠశాల నుండి మండల బాలరాజు, ప్రవీణ్, రాహుల్‌లు టాప్‌లో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం గాంగునాయక్ తెలిపారు. కాగా ఈరెండు పాఠశాలలకు చెందిన ఈ విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యా యుల సిబ్బంది అభినందించారు.

# గుండెంగ ఉపసర్పంచ్ మృతి

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న మండలంలోని గుండెంగ గ్రామ ఉపసర్పంచ్ కందిక స్వామి (55) శుక్రవారం మృతి చెందాడు.



గ్రామస్తులు తెలిపిన ప్రకారం మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న స్వామిని పది రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. స్వామి గత సంవత్సరం కొంతకాలం ఇంచార్జి సర్పంచ్‌గా కూడా కొనసాగారు. కాగా స్వామి మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్వామి మృతి ఆ పార్టీ నాయకులను కలచివేసింది.

# కోవిడ్‌లో సేవలకు సింగరేణికి గుర్తింపు

## భూపాలపల్లి ఏరియాను ప్రశంసించిన గవర్నర్... అవార్డును ప్రధానం చేసిన తమిళసై



**భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో భూపాలపల్లి ప్రాంత ప్రజలకు నిరంతరం సేవలను అందించిన సింగరేణి సంస్థను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరాజన్ ప్రశంసించారు. తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటి ఆద్వర్యంలో గురువారం రాష్ట్ర రాజదానిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సేవలను అందించిన సంస్థలకు గవర్నర్ అవార్డులను ప్రధానం చేశారు. కోవిడ్ సమయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సింగరేణి యాజమాన్యం కాలనీలు, పట్టణంలోని పలు వాడలలో నిరంతరం పారిశుద్ధ్య పనులతో పాటు స్ప్రే చేయించటం, రెడ్ జోన్‌లో నివసించే కాలనీ వాసులకు త్రాగునీరు, ఆహార పదార్ధాలు, వంట సామాగ్రి వంటి అనేక సదూపాయాలను కల్పించటం జరిగింది. సింగరేణికి చెందిన రెస్క్యూ సిబ్బంది సేవలను అందించారు. అంతేకాకుండా భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆద్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటి ఆద్వర్యంలో పలు మార్లు రక్తదాన శిభిరంను నిర్వహించి రక్తాన్ని సేకరించి ఎంజిఎం ఆసుపత్రికి పంపారు. అదే విధంగా జిల్లా ప్రజల కోసం రెడ్ క్రాస్ సొసైటి ఆద్వర్యంలో జనరిక్ మందుల షాపు ఏర్పాటు కోసం భవనంను సింగరేణి కేటాయించగా విక్రయ దుకాణం కొనసాగుతున్నది. గురవారం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ నుండి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అవార్డును అందుకున్నారు. పర్స నల్ విభాగంకు చెందిన అవార్డును పర్స నల్ మేనేజర్ బి శివకేశవరావు అందుకున్నారు. భూపాలపల్లి ప్రాంతంలో సింగరేణి అందిస్తున్న సేవలను గవర్నర్ కొనియాడారు.

# అనుమతులు లేని లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

జిల్లాలో మున్సిపల్ పరిధిలోని స్థలాలలో అనుమతులు లేని లేఅవుట్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపల్, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీల్లో వెంచర్లు చేయడం జరుగుతుందని, ఆయా స్థలాలకు లేఅవుట్ ఉన్నదా లేదా అని అధికారులు పర్యవేక్షించాలని, లేఅవుట్లను జారీ చేయడంలో జాప్యం చేయరాదని, నిర్దేశించిన గడువు లోగా అనుమతులు మంజూరిని పూర్తి చేయాలన్నారు. ఒకవేళ నిర్ణీత సమయంలో నోటీసులు అనుమతులు పొందనివారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి వెంచర్ దగ్గర ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఇతర మార్గాల ద్వారా స్థలాలను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ప్రతి లేఅవుట్‌ను వెబ్‌సైట్‌లో ఉంచాలన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ త్రాగునీరు సంబంధిత శాఖల అధికారులు ప్రతి ఒక్క విద్యుత్ కనెక్షన్‌ను లే అవుట్ అనుమతులు ఉంటేనే ఇవ్వాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపూ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల లేఅవుట్లపై సమీక్షించి నివేదిక అందచేయాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల సంబంధించిన మున్సిపల్ కమీషనర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# బమ్మెర టూరిజం ప్రాజెక్టుపై కలెక్టర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బమ్మెర ప్రాజెక్టులో భాగంగా టూరిజం హబ్‌గా మార్చేందుకు స్టేడియం, అక్షరాభ్యాసం, కాటేజెస్, అంతర్గత పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. బమ్మెర పోతన 18అడుగుల కాంస్య విగ్రహం పనుల గురించి వివిధ సంస్థల నుంచి వచ్చిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. విగ్రహం ఏర్పాటు గురించి తదితర అంశాలను వివరంగా ప్రతినిధులు ఆయనకు వివరించారు. విగ్రహం నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ వివిధ సంస్థల నుంచి త్వరలో టెండర్ బేడ్డింగ్ నిర్వహిస్తామని ఆయన వివరించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు నుంచి ప్రొఫెసర్ పాండురంగరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేందర్‌రావు, టూరిజం అధికారి గోపాలరావు, ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్, ఆదిత్యకంపెనీ, రవీంద్ర కంపెనీ, కరుణాకర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

## కేసుల శిక్షల శాతం పెంచాలి... పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేయాలి... జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదై పెండింగ్‌లో ఉన్న కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషనను పెంపొందించి సత్వర పరిష్కార దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదై పెండింగ్‌లో ఉన్న కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషనను పెంపొందించి సత్వర పరిష్కారం చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచారణ జరిపి కేసు పూర్తి పారదర్శకంగా ప్రతి విషయాన్ని కూలంకుశంగా పరిశీలించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్‌ల యొక్క కదలికలపై నిరంతరం నిఘా పెట్టి ఏదైనా అవాంఛనీయమైన చర్యలకు పాల్పడకుండా చూడాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేసి సిసిటిఎన్ఎస్‌లో డేటాను ప్రతిరోజు నమోదు చేసి మానిటరింగ్ చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల చొరవ చూసుకొని త్వరితగతిన పరిశోధన పూర్తి చేయాలన్నారు. ఈ



సమావేశంలో డిఎస్పీలు సదయ్య, రఘు, రమణ బాబు, జనార్ధన్ రెడ్డి, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చౌకధర దుకాణాల సేవలు పెంచాలి

## – జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

నిరుపేద ప్రజలకు ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా అందిస్తున్న నిత్యావసర వస్తువుల సేవలు పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని వెంకటేశ్వర బజార్లో నిర్వహిస్తున్న చౌకధర దుకాణాన్ని అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా స్టాక్‌ను పరిశీలించి సరుకులు ప్రజలు పంపిణీ చేసేటట్లుగా చూడాలన్నారు. షాప్ తెరిచే సమయాలను ఖచ్చితంగా పాటించి అదనంగా నిత్యావసర సరుకులు ఏమైనా వస్తే వాటిపై దృష్టి పెట్టి అదేవిధంగా ఎప్పటికప్పుడు సరుకులను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. చౌకధర దుకాణాలను తహశీల్దార్లు పర్యవేక్షించాలన్నారు. ఆయన వెంట సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి, తహశీల్దారు నాగభవాని, డిటి నారాయణ రెడ్డి, ఉన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్, వాలీబాల్

# పోటీలకు జనగామ జిల్లాజట్టు

**జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :**

ఈనెల 17,18తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలకు జనగామ జిల్లా జట్టు ఎంపికైందని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు జనగామ జిల్లా జట్టు వెళ్లుతుందన్నారు. పట్టణంలోని ధర్మకంచ పాఠశాలలో జిల్లాస్థాయి క్రీడా పోటీలకు శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయి క్రీడలకు జట్టును పంపించడం జరుగుతుందని జనగామ జిల్లా జట్టు జిల్లా టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకరావాలని క్రీడాకారులను కోరారు. ఎంపికైన క్రీడాకారులు సీనియర్స్ విభాగం గణేష్, రమేష్, ధర్మేంద్ర,



బి.శివాజీ బచ్చన్నపేట, సందేశ్ ధర్మకంచ, మల్లికార్జున్ ధర్మకంచ, జూనియర్ విభాగం నుంచి గణేష్ జడ్పీహెచ్ఎస్, జె.మధు, రామ్‌ప్రసాద్, అంకిత్, డి.సందేశ్ ఉన్నారని తెలిపారు.

# యాసంగి సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**పర్వతగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని కల్లెడ రైతు వేదికలో రైతుబంధు సమితి సభ్యులు, రైతులకు యాసంగి సీజన్‌కి గాను మండల వ్యవసాయాధికారి టీ.ప్రశాంత్ కుమార్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ యాసంగి సీజన్‌కి గాను రైతుబంధు పథకం క్రింద నగదు కొద్ది రోజుల్లో రైతు ఖాతాల్లో జమ అవుతుందని జులై నుండి ఇప్పటి వరకు వచ్చిన కొత్త పాసు పుస్తకాలు వచ్చిన వారికి వారం రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, క్రిందా చాలా మంది రైతులు ఈకేవైసి చేసుకోవాలని వారు దగ్గరలోని మీ సేవా కేంద్రంలో చేసుకుంటనే వచ్చే విడత డబ్బు జమ అవుతుందని సూచించారు. అలాగే ప్రతిష్టాత్మక పథకం అయిన రైతుబీమా గురించి వివరించి గ్రామంలో ఎవరైనా రైతు చనిపోతే రెండు రోజుల్లోగా తెలియపరచ్చాలని సూచించారు. అలాగే ప్రస్తుతం మండలంలో వరి కోతలు, అయి పోయి మళ్లి నారు మళ్లు వేసుకోవడం జరిగిందని తగు యాజమాన్య పద్దతులను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, ఎంపిపి కమల, ఏఈవో చందులాల్, స్రవంతి, శ్రీకాంత్, రవి, రాజేష్, రాకేష్, గ్రామ కోఆర్డినేటర్లు రైతు సోదరులు పాల్గొన్నారు.

